సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
సాక్ష్యం
తెలుగు దినపత్రిక
సంపుటి: 16 | సంచిక: 273
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | సోమవారం 29 సెప్టెంబర్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

# గ్రూప్-2 ఫలితాలు విడుదల

తెలంగాణలో గ్రూప్ 2 అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ శుభవార్త చెప్పింది. తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలను టీజీపీఎస్సీఆదివారం విడుదల చేసింది. మొత్తం 783 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, ఒక్క పోస్ట్ మినహా 782 మంది జాబితాను వెల్లడించింది. ఒక్క పోస్టు ఫలితాన్ని టీజీపీఎస్సీ పెండింగ్‌లో పెట్టింది. 2022లో గత ప్రభుత్వ హయాంలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థులు డిమాండ్ చేయడంతో పరీక్షను వాయిదా వేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం సైతం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షల తేదీలు ప్రకటించి, 2024 డిసెంబరులో రాత పరీక్ష నిర్వహించింది. 2025 మార్చి 11న గ్రూప్ 2 పోస్టులకుగానూ జనరల్ ర్యాంకుల జాబితాను వెల్లడించింది. అనంతరం షెడ్యూల్ ప్రకారం గ్రూప్ 2 మెరిట్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ సైతం టీజీపీఎస్సీ పూర్తి చేసింది. దసరా పండుగ నాటికి శుభవార్త అందించాలని భావించిన కమిషన్ గ్రూప్ 2 తుది ఫలితాలు విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా కానుకగా గ్రూప్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఆదివారం విడుదల చేసింది.రాష్ట్రంలో మిగతా 3 లో..

## నక్సలిజం అంతానికి సిద్ధాంతపరంగా పోరాడాలి

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు**

మావోయిస్టుల ఏరివేతపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో నక్సలిజం కేవలం ఆయుధాలతోనే అంతం కాదని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం నక్సలిజం వెనుక ఉన్న 2 లో

## ధమ్తారి, ఒడిశా సరిహద్దులో ఎన్‌కౌంటర్

కాంకేర్ జిల్లాలోని ధమ్తారి, ఒడిశా సరిహద్దులో ఆదివారం ఉదయం భద్రతా దళాలు.. నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు నక్సలైట్లను భద్రతా దళాలు హతమార్చాయి. ఇద్దరు పురుష , ఒక మహిళా నక్సలైట్ మృతదేహాలను 2 లో

## భారత్‌ను మరింత సరిచేయాల్సిన అవసరం ఉంది

**అమెరికా వాణిజ్యశాఖ మంత్రి ప్రేలాపనలు**

అమెరికా వాణిజ్యశాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ మరోసారి భారత్‌పై ప్రేలాపనలు చేశారు. అమెరికాతో వాణిజ్య భాగస్వాములైన భారత్, బ్రెజిల్ వంటి దేశాలు తమ గురించి మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని 2 లో

## తెలుగు రాష్ట్రాల్లో నాన్‌స్టాప్ భారీ వర్షాలు

**అక్టోబరు 1న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారి శనివారం తీరం దాటింది.. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు 2 లో

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ కార్యాచరణకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. 15 వేల చదరపు అడుగుల్లో రూ.20 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నాలుగు నెలల్లో ఈ నిర్మాణం పూర్తి కానుంది. అనంతరం ఫ్యూచర్ సిటీలో జరిగే అభివృద్ధి పనులు, పరిశ్రమలు, లే అవుట్లలకు ఎఫ్‌సీడీఏ అధికారులు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టు శంకుస్థాపనకు సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ ఉన్నారు. రావిర్యాల-ఆమన్‌గల్ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1కు సీఎం భూమి పూజ చేశారు.

# నాకు పదేళ్ల సమయం ఇవ్వండి



- న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని నిర్మిస్తా
- ఫార్చ్యూన్ 500 కంపెనీలే లక్ష్యం
- భవిష్యత్ తరాల కోసం ఫ్యూచర్ సిటీ
- నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి
- కులీ కుతుబ్ షా హైదరాబాద్ కు అంకురార్పణ
- గతం నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉంది
- దక్షిణాదిన పోర్ట్ లేని ఏకైక రాష్ట్రం మనది
- సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఫ్యూచర్ సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన

భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, రాష్ట్రాభివృద్ధికి తీసుకున్న ఈ విప్లవాత్మక చర్యలపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీఆఫీసుకు రేవంత్ శంకుస్థాపన చేసి మాట్లాడారు మంచి సంకల్పంతో ప్రారంభించిన ఈ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు స్వయంగా వరుణదేవుడు కూడా సహకరించాడు అని వ్యాఖ్యానించారు. కార్యక్రమానికి మంచి వాతావరణం, సహకరించిన సహజ పరిస్థితులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు చేస్తున్న అవాస్తవ ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. ఇక్కడ నాకేదో భూములు ఉన్నాయని, అందుకే ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని చెబుతున్నారు. కానీ ఇది నా కోసమో, నా కుటుంబం కోసమో కాదు. ఇది మిగతా 2 లో..

## రాష్ట్ర వ్యాప్తంగా మినీ సచివాలయాలు

**అంబర్ పేట్ తరహాలో ఏర్పాటు**

**కబ్జాచెర నుండి విముక్తి కల్పించాం**

**బతుకమ్మకుంటను ప్రారంభించిన సీఎం**

హైదరాబాద్ అంబర్ పేట్ లోని దశాబ్దాల కాలంనాటి బతుకమ్మకుంట చెరువును కబ్జాచెర నుండి విముక్తి కల్పించి, హైడ్రా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేసిన బతుకమ్మకుంట చెరువును పున్ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. మహిళా మంత్రులు,నగర్ మేయర్ , స్థానిక మహిళలతో కలసి బతుకమ్మలను చెరువులో వదులి , బతుకమ్మకుంట చెరువుకు పూర్వవైభవం తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది గురించి మాట్లదుతూ..మూసీ నదిని మురికి కూపంగా వదిలేయమని, కచ్చితంగా అభివృద్ధి చేస్తామన్నారు. నదీ పరీవాహకంలో ఇళ్లు కోల్పోయిన పేదవారికి అన్యాయం చేయకుండా, వారికి ప్రత్యామ్నాయం చూపుతామని స్పష్టం చేశారు. మూసీ అభివృద్ధిలో పరీవాహక నియోజకవర్గ ప్రజలంతా సహకరించాలని కోరారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో పేదలను గుర్తించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించాల్సిందిగా వేదికపైనే అధికారులను ఆదేశించారు. ఈ బాధ్యతను నగర ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పగించారు. మూసీ పొడుగునా ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా ఇందుకు సహకరించాలని కోరారు.నగరంలో కేవలం మిగతా 2 లో..



## ఆసియా కప్ విజేత భారత్..

**ఉత్కంఠ పోరులో పాక్ చిత్తు**

ఇది కదా మ్యాచ్ అంటే..! ఇలాంటి ఆటనే కదా అభిమానులు కోరుకునేది..! 41 ఏళ్ల తర్వాత చిరకాల ప్రత్యర్థులు తలపడిన టైటిల్ పోరు అసలైన క్రికెట్ మజాను అభిమానులకు అందించింది. చివరి బంతి వరకు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని మునివేళ్లపై నిలబెడుతూ సాగిన ఫైనల్‌లో భారత ఆటగాళ్లు.. జూలు విదిలించారు. ఊహించిన దానికంటే ఉత్కంఠగా సాగిన టైటిల్ పోరులో తెలుగోడు తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. 7 లో

## సాధారణ స్థితికి మూసీ నది ప్రవాహం

**వంతెనపై భారీగా బురద, చెత్తా చెదారం**



హైదరాబాద్‌ను హడలెత్తించిన మూసీ నది ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంది. మూసీ నది పరివాహకంలోని చుట్టు పక్కల ఉన్న బస్తీల ప్రజలు పునరావాస కేంద్రాల నుంచి సొంతిళ్లకు చేరుకుంటున్నారు. వరదలో మునిగిన తమ ఇళ్లను శుభ్రం చేసుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఇళ్లలోని సామగ్రి, ఫర్నీచర్ ధ్వంసం అయ్యాయి. చాదర్‌ఘాట్‌లో లెవల్ వంతెనపై భారీగా బురద, చెత్తా చెదారం పేరుకుపోయింది. మూసారాంబాగ్ వద్ద లోయర్ బ్రిడ్జిపైనా మూసీ వరద సృష్టించిన బీభత్సం కళ్లకు కడుతోంది. చాదర్‌ఘాట్ బ్రిడ్జి రెయిలింగ్ తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోగా, మిగతా 3 లో..



## తొక్కిసలాట మృతుల కుటుంబాలకు 20 లక్షలు

**జరిగిన నష్టం పూడ్చలేనిదని విజయ్ విచారం**

రాజకీయ నాయకుడిగా మారిన నటుడు విజయ్ పార్టీ అయిన తమిళగా వెట్రి కజగంకరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 39 మంది మరణించగా, 90 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఇదివరకే స్పందించిన విజయ్ తన హృదయం ముక్కలైందన్నారు. తాజాగా ఆదివారం నాడు తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు 20 లక్షల రూపాయల మిగతా 3 లో..

# నల్లమల పులి కాదు.. నల్లమల గుంట నక్క.!

**గులాబీ దండు అంతా కలికి ఆల్మట్టిని అడ్డుకుంటాం**

**రేవంత్‌పై నిప్పులు చెరిగిన కేటీఆర్**



తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారాయి. ఒక వైపు స్థానిక సంస్థల ఎన్నికలపై, బీసీ రిజర్వేషన్ అంశంపై హైకోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ మల్లగుల్లాలు పడుతుంది. మరోవైపు బీఆర్ఎస్ రేవంత్ రెడ్డి సర్కారును ఇచ్చిన హామీలపై కార్నర్ చేస్తునే ఉంది. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల బాకీలను ఎప్పటి కప్పుడు చెబుతూ కాంగ్రెస్ ను ముప్పు తిప్పలు పెడుతుంది.ఈ క్రమంలో బీఆర్ఎస్ తాజాగా.. అచ్చం పేటలో జనగర్జన పేరిట బీఆర్ఎస్ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. దీనికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభకు భారీగా మిగతా 3 లో..



సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
సోమవారం 29 సెప్టెంబర్ 2025



# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యాంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు. అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

## నక్సలిజం అంతానికి సిద్ధాంతపరంగా పోరాడాలి

మొదటిపేజీ తరువాయి..

సిద్ధాంతాలపై పోరాటం చేయాలని చెప్పారు. 'నక్సల్ రహిత భారత్' పేరిట నిర్వహించిన భారత్ మంథన్ 2025 కార్యక్రమంలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో 2026 మార్చి 31 నాటికి భారత్‌లో పూర్తిగా నక్సలిజాన్ని అంతం



చేస్తామని పునరుద్ఘాటించారు. 2026 మార్చి 31 నాటికి భారత్ నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం. చాలా మంది సాయుధ కార్యకలాపాలను ముగిస్తే నక్సలైట్ల సమస్య అంతం అవుతుందని అనుకుంటారు. కానీ అలా జరగదు. అసలు మావోయిస్టుల సమస్య ఎందుకు వచ్చింది? దేశంలో ఎందుకు అంతలా అభివృద్ధి చెందింది? దీనికి సిద్ధాంతపరమైన మద్దతు ఎవరు ఇచ్చారు? నక్సలిజం సిద్ధాంతాలను సమాజం అర్థం చేసుకోన్నంత కాలం దీనిని అంతం చేయలేము. మనం నక్సలైట్లను సరెండర్ చేయడం లేదా భద్రతా దళాలు మట్టుపెట్టేలా చేయగలం, కానీ సిద్ధాంత పరంగా వస్తే చాలా ప్రయత్నాలు చేయాలి. ఇందుకోసం పెద్ద ఎత్తున చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. మావోయిస్టులు మన దేశ ప్రజలని, వారిని మనమే ఎందుకు చంపాలని వారికి మద్దతు ఇస్తున్న వామపక్షాలు మమ్మల్ని ప్రశ్నిస్తున్నాయి. మాకు వారిని చంపాలనే ఉద్దేశం లేదు. దాదాపు 290 మందికిపైగా ఆయుధాలు పట్టిన వారు హతమయ్యారు. ఇంకా 1,090 మంది అరెస్ట్ అయ్యారు. ఎక్కడైనా అరెస్ట్ చేసే అవకాశం వస్తే తప్పకుండా వారిని అదుపులోకి తీసుకుంటాం. ప్రభుత్వ విధానాలతో 881 మంది సరెండర్ అయ్యారు. నక్సలైట్లు సరెండర్ లేదా అరెస్ట్ చేసేందుకు అన్ని విధాల ప్రయత్నించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. వారికి ఒక అవకాశం ఇవ్వాలని చెప్పాం. ఇందుకోసమే నక్సలైట్ల కోసం అద్భుతమైన సరెండర్ విధానాన్ని తీసుకువచ్చాం. అయినా సరే ఆయుధాలు తీసుకుని అమాయకులైన పౌరులను చంపుతుంటే భద్రతా దళాలకు మరో ఆప్షన్ ఉండదు. బుల్లెట్లకు బుల్లెట్లతోనే సమాధానం చెప్పాల్సి ఉంటుంది." అని అమిత్ షా తెలిపారు. అంతర్గత భద్రతపై మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సాధించిన రికార్డులను అమిత్ షా గుర్తు చేశారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే నాటికి భారత్ మూడు అంతర్గత సమస్యలతో సతమతమవుతుందని చెప్పారు. జమ్ము కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల అంతర్గత సమస్యలతో పాటు వామపక్ష తీవ్రవాదం దేశంలో శాంతికి విఘాతం కలిగించిందని తెలిపారు. "ఈ మూడు సమస్యలు దాదాపు 5 దశాబ్దాలుగా దేశంలో అనేక మంది ప్రాణాలు తీస్తూ శాంతి లేకుండా చేస్తోంది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌ను ఇందుకు కేటాయించాల్సి వచ్చేది. పేద ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన బడ్జెట్‌ను ఈ సమస్యల పరిష్కారానికి మళ్లించాల్సి వస్తుంది. కానీ మోదీ ప్రధాని బాధ్యతలు చేపట్టాక వీటిని గుర్తించి అనేక చర్యలు తీసుకున్నారు." అని అమిత్ షా అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో నాన్‌స్టాప్ భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ పిడుగులాంటి వార్త చెప్పింది.. అక్టోబరు 1న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే.. తెలుగు రాష్ట్రాలు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వర్షాలపై మరో అప్డేట్ ఇచ్చింది.. ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.. ఏపీ, తెలంగాణలో ఆదివారం, సోమవారం పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి అక్కడక్కడ మోస్తరు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.. అంతేకాకుండా బుధవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఐఎండీ సూచనలు చేసింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో



తెలంగాణలో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు మెరుపులతో గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఆదివారం ఉత్తరాంధ్ర, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మరోవైపు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని పేర్కొంది. కృష్ణానది- ప్రకాశం బ్యారేజి మొదటి హెచ్చరిక చెరువలో, గోదావరి నది- ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు వెల్లడించింది. నదీ పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది.

# నాకు పదేళ్ల సమయం ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్ తరాల భవిష్యత్తు కోసం అని స్పష్టం చేశారు."ఆనాడు కులీ కుతుబ్ షా హైదరాబాద్ నగరానికి అంకురార్పణ చేశాడు. నిజాం కాలంలో సికింద్రాబాద్ అభివృద్ధి జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో



సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ ఎదిగాయి. ఇప్పుడు మన వంతు వచ్చింది అని గుర్తుచేశారు. గతం నుంచి చాలా నేర్చుకోవాల్సి ఉందని, భవిష్యత్ తరాల కోసం భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అత్యవసరమని అన్నారు. ప్రపంచ నగరాల్లో చర్చకు వచ్చే స్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఒక గొప్ప నగరంగా రూపుదిద్దుకోవాల్సిన అన్ని అర్హతలూ ఈ నగరానికి ఉన్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ దక్షిణ భారతదేశంలో పోర్ట్ లేని ఏకైక రాష్ట్రం అని చెబుతూ, మచిలీపట్నం వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకూ కేంద్రం అంగీకరించిందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో అండర్‌గ్రౌండ్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాబోయే పదేళ్లలో ప్రపంచంలో టాప్‌లో ఉన్న ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఫ్యూచర్ సిటీలో స్థానం కలిగి ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ప్రభుత్వం ఈ నగర అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తోందని వివరించారు. ఇందుకు మీ అందరి సహకారం అవసరం," అని ప్రజలకు పిలుపునిచ్చిన సీఎం, చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలు రాజకీయాల ఉచ్చుల్లో పడకుండా, నేరుగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. నేను స్వయంగా కూర్చొని మీ సమస్యలు పరిష్కరిస్తాను. న్యాయం అందించడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు.

అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నట్టు తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. "అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి, ఇక్కడి నుంచి అధికార కార్యకలాపాలు నడిపిస్తాను," అని వెల్లడించారు. ప్రపంచంలోని ఎవరైనా ఇక్కడ పెట్టుబడి పెట్టాలనుకున్నా, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చొని మాట్లాడతా అని స్పష్టం చేశారు. ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తా అన్న ఆయన ధైర్యంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. సింగరేణి కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి పది ఎకరాలు కేటాయించాలన్న సూచనను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుకు ఇచ్చినట్లు తెలిపారు. 2026 డిసెంబర్ లోగా ఆ కార్యాలయ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.

## భారత్‌ను మరింత సరిచేయాల్సిన అవసరం ఉంది

మొదటిపేజీ తరువాయి..

హెచ్చరించారు. స్విట్జర్లాండ్, బ్రెజిల్, భారత్ వంటి దేశాలను అమెరికా మరింత సరిచేయాల్సిన అవసరం ఉ



ందని నోరుపారేసుకున్నారు. వారు తమ మార్కెట్లను తెరిచి, అమెరికా ప్రయోజనాలకు హానీ కలిగించే విధానాలను వెంటనే రద్దు చేసుకోవాలని సూచించారు. ఆయా దేశాలు తమతో ఆలోచించి మాట్లాడాలని ఓ ఇంటర్వ్యూలో అన్నారు. రష్యా ఉక్రెయిన్‌తో యుద్ధం మొదలుపెట్టాకే భారత్ రాయితీపై రష్యా నుంచి ముడి చమురు కొనుగోళ్లు పెంచిందని హెూవార్డ్ లుట్నిక్ విమర్శించారు. ఇప్పటికైనా ఎవరివైపు ఉండాలనే విషయంపై మోదీ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రి లుట్నిక్ గతంలోనూ ఇదే విధంగా భారత్‌పై నోరుపారేసుకున్నారు. భారత్, కెనడా, బ్రెజిల్ వంటి దేశాలు అమెరికాలో విక్రయాలు చేపడుతూ ప్రయోజనాలు పొందుతున్నారని, కానీ, తమను మాత్రం ఆయా దేశాల్లో విక్రయాలు చేపట్టకుండా అడ్డుకుంటున్నాయని తెలిపారు. ఏళ్ల తరబడి తాము ఈ సమస్యను ఎదుర్కొన్నామని, అందుకే సుంకాలు విధించామని పేర్కొన్నారు. తమతో వాణిజ్యం చేసే దేశాలు దీనిని అంగీకరించక తప్పదని చెప్పారు. ఇరుదేశాల మధ్య సుంకాల వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, గత కొన్ని రోజులుగా భారత్- అమెరికా మధ్య సుంకాల వివాదం నెలకొంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా భారత్‌పై టారిఫ్‌లను 50 శాతానికి పెంచింది. ఈ పెంపు గత నెల నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే, అమెరికా అదనపు సుంకాలు సహేతుకం కాదని భారత్ ఇప్పటికే ఖండించింది. ఈ విషయంలో దేశ ప్రయోజనాలకు కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది. కానీ, భారత్‌పై 50 శాతం సుంకాలు విధించడం అంత తేలికైన విషయం కాదని, రష్యాపై చర్యల కోసం దిల్లీతో విభేదానికి సిద్ధమయ్యామని ట్రంప్ ఇటీవల తెలిపారు. మరోవైపు భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేసింది.

## ధమ్తారి, ఒడిశా సరిహద్దులో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలం నుంచి ఒక %బా=%, ఒక 303 రైఫిల్, 12-బోర్ గన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కాంకేర్ ఎస్పీ కళ్యాణ్ ఎల్లిసెల ఈ విషయాన్ని ధృవీకరించారు. కొత్వాలి పోలీస్ స్టేషన్ పరిధిలోని తియార్పాని అడవుల్లో ఎన్‌కౌంటర్ సమాచారం మేరకు కాంకేర్ డిఆర్‌జి, బిఎస్‌ఎఫ్, గరియాబంద్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అడవిలో తలదాచుకుని ఉన్న నక్సలైట్లు కాల్పులు జరిపారు. భద్రతా దళాలు వెంటనే స్పందించి ఎదురుకాల్పులు జరిపాయి. అడవిలో మరింత మంది నక్సలైట్లు దాగి ఉండవచ్చని పోలీసులు, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఆ ప్రాంతంలో అడపాదడపా కాల్పుల మోత కొనసాగుతోంది. మరణించిన ముగ్గురు నక్సలైట్లలో సీతానది ఏరియా కమిటీ కమాండర్ శ్రావణ్ ధీర్, నగరి ఏరియా కమిటీ డిప్యూటీ కమాండర్ రాజేష్ ఉన్నారు. శ్రవణ్‌పై 8 లక్షలు రివార్డు ఉండగా, రాజేష్, బసంతిలపై 5 లక్షల రివార్డు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## రాష్ట్ర వ్యాప్తంగా మినీ సచివాలయాలు

మొదటిపేజీ తరువాయి..

2 సెంటీమీటర్ల వర్షపాతానికి సరిపడా డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ప్రస్తుతం వాతావరణంలో చాలా మార్పులు రావడం వల్ల కేవలం గంటా, రెండు గంటల వ్యవధిలో దాదాపు 40 సెంటీమీటర్ల వర్షపాతం నమోదౌతోందని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో గొలుసుకట్టు చెరువుల అవసరం ఎంతో ఉందన్నారు. చెరువుల అనుసంధానంతో వరద ముప్పు నుండి నగరాన్ని కాపాడగలమన్నారు. చెరువులను ఆక్రమిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. నగరానికి మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఆలోచనతోనే హైడ్రా పేరిట కొత్త వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. అయితే హైడ్రా ఏర్పాటు చేసినపుడు కొంతమందికి అర్థం కాలేదు, మరి కొందరికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునే క్రమంలో లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేశారు. ఆ విమర్శలన్నిటికీ సమాధానమే బతుకమ్మ కుంట అని ముఖ్యమంత్రి చెప్పారు. పాత సహవాస దోషంతో తమ్మిడికుంటలో ఆక్రమించిన భూమిని ఇవ్వడానికి సినీ నటుడు నాగార్జున తొలుత ఇవ్వడానికి అడ్డు చెప్పినా.. తర్వాత తనంతట తానుగా వచ్చి 2 ఎకరాల భూమిని చెరువు అభివృద్ధికి ఇచ్చారని సీఎం అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో మినీ సచివాలయంలా, అన్నిప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణాలు చేపడతామని సీఎం రేవంత్‌రెడ్డిగారు అన్నారు. ఇక్కడ ప్రభుత్వ శాఖలకు చెందిన కార్యాయాలు ఏ ఒక్కటీ లేదని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెబితే



ఆశ్చర్యమేసిందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి వెంకటేశ్ మాదిరి నగరంలోని అన్నినియోజకవర్గ శాసనసభ్యులు ముందుకు రావాలన్నారు. బతుకమ్మకుంట అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు చేసిన కృషిని కొనియాడారు. ఈ కుంటకు ఆయన పేరు పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచన మేరకు తప్పనిసరిగా వీహెచ్ ఆర్ బతుకమ్మకుంట అని నామకరణం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొంతమంది కబ్జాదారులు మాయమాటలు చెప్పి మోసగిస్తే.. పేదలు బలి కావద్దని సీఎం శ్రీ రేవంత్‌రెడ్డి సూచించారు. తక్కువ ధరకు వస్తుందని ఎవరూ ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నభూములు కొనవద్దన్నారు. పేదల పేరిట ఇళ్లు నిర్మించి తర్వాత అమ్ముకునే ముఠానాయకులున్నాయని, వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజలెవరినీ మేం కష్టపెట్టం.. పేదలకు అండగా నిలబడతామని సీఎం చెప్పారు. బతుకమ్మ కుంట చెరువు అభివృద్ధిలో అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఒకప్పుడు ముళ్ల పొదలతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా.. కబ్జాలచెరలో ఉన్న బతుకమ్మకుంటను అభివృద్ధి చేశామన్నారు. మొత్తం 16 ఎకరాలుండగా.. ఇప్పటికే చాలావరకు నివాస ప్రాంతాలు వచ్చేయగా, మిగిలిన 5.15 ఎకరాలలో చెరువును అభివృద్ధి చేశామని తెలిపారు. మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల పునరుద్ధరణలో భాగంగా బతుకమ్మకుంట మొదటిదని, త్వరలో మరిన్నిటిని తీర్చిదిద్దుతామన్నారు. చెరువును అభివృద్ధి చేసే క్రమంలో నివాసాల జోలికి వెళ్లలేదన్నారు.

# తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింబం బతుకమ్మ ఉత్సవాలు

## నేడు "సద్దుల బతుకమ్మ"



వరంగల్ (సాక్ష్యం న్యూస్) : మహాలయ అమావాస్య నుండి తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మను చివరి రోజైన దుర్గాష్టమి రోజున పెద్దగా పేర్చిన సద్దుల బతుకమ్మను నీటిలో నిమజ్జనంతో మహిళలు ఘనంగా

వీడ్కోలు పలుకుతారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింభం 'సద్దుల బతుకమ్మ' పండుగని చెప్పవచ్చు. బతుకమ్మ చుట్టూ ఆ తిరుగుతూ పాడే పాటల్లో సామాజిక, సాంప్రదాయాల అంశాలు అనేకం ముడిపడి ఉంటాయి.

**జానపద కథ :**

ఒక కుటుంబంలో పుట్టిన ఆరుగురు మగ సంతానం మరణించటంతో తరువాత అమ్మాయి పెరిగి పెద్దై పెళ్లి చేసుకుని అత్తవారింటికి వెళుతుంది. ఒక శుభ సందర్భంలో అమ్మగారింటికి వచ్చిన బతుకమ్మ , వదినతో కలసి స్నానానికి చెరువుకు వెళుతుంది. మరదలిపై అసూయాద్వేషాలతో ఉన్న వదిన, బతుకమ్మను చంపి చెరువులోకి తోసేస్తుంది. బతుకమ్మ భర్తకు కలలో కనపడి "తనను వదిన చంపి చెరువులో పడవేసిందని, చెరువు గట్టున తంగేడు చెట్టుగా మొలుస్తానని, ప్రతి సంవత్సరం తనను తంగేడు. పూలతో అలంకరించి సాగనంపమని" భర్తను వేడుకుంటుంది. ఇలా మరో కథనం ప్రచారంలో ఉందని పూర్వీకులు చెబుతుంటారు.

**బతుకమ్మ తీరుతెన్నులు:**

మహాలయ అమవాస్య రోజున ఒక చెక్కపీటపై ఎర్ర మట్టితో గుడి గోపురంలా ఐదు వరుసలతో – బొడ్డెమ్మను వేసి, అందులో వెంపలి మొక్కను నాటి (జాజు) ఎర్రమట్టితో అలికి ముగ్గు వేసి – పసుపు, కుంకుమ, పూలతో అలంకరిస్తారు. ఈ బొడ్డెమ్మ ఊరంతటికి కలిపి ఎవరైనా ఒకరే ది చేస్తారు. తొమ్మిది రోజులు దేవాలయంలో ఉంచుతారు. కొన్ని ప్రాంతాల్లో మహాలయ అమావాస్యకు తొమ్మిది రోజుల ముందు – బొడ్డెమ్మను చేసి, అవివాహితులు మాత్రమే ఆడతారు. దీన్ని మహాలయ అమావాస్యరోజు 'నిమజ్జనం చే బతుకమ్మను పేరుస్తారు. – అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు రోజూ పిల్లలు పెద్దలు తంగేడు, గునుగు, బంతి, చేమంతి, పట్టుకుచ్చులు, గన్నేరు, పోకవులు, రామబాణం " మొదలైన పూలతో సాయంత్రం మాట – బతుకమ్మలను పేర్చి సమీపంలోని దేవాలయంలో పాటలు పాడుతూ ఆడుకుంటారు. తొమ్మిది రోజులు బతుకమ్మ రోజుకో రకం తొమ్మిది రకాల , ఫలహారాలు చేస్తారు. బతుకమ్మ ఆటను ముగించే – ముందు విధిగా మట్టితో చేసిన బొడ్డెమ్మకు పూజ చేస్తారు. దుర్గాష్టమి ముందు ఒక రోజు బతుకమ్మ అలిగిందంటూ ఆటకి విరామం ఇస్తారు. దుర్గాష్టమి రోజు రాగి, ఇత్తడి పళ్ళెంలో రెండు – గుమ్మడి ఆకులను వేసి తంగేడు, గునుగు, బంతి, – చేమంతి, మందారం, పట్టుకుచ్చు వివిద రకాల పూలతో వరుస గాపేరుస్తారు. వనువుతో చేసిన గౌరమ్మను తమలపాకుల్లో ఉంచి బతుకమ్మ పై వరుసలో పెట్టి మరో పెద్ద పువ్వు పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మలను పసుపు, కుంకుమలతో పూజించి, నైవేద్యాలను సమర్పిస్తారు. ఈ రోజు తొమ్మిది రకాల సద్దులు(పులిహోర) చేస్తారు. ఆ తర్వాత అందరూ దగ్గరలోని దేవాలయంలో ఆటకు ఉపక్రమిస్తారు. ఒకరు పాట పాడుతుంటే మిగతా వారు గొంతు కలుపుతూ, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ ఆడతారు. గొబ్బి, చప్పట్లు, కోలాటం ఇందులోని రకాలు. భక్తితో చేసిన బొడ్డెమ్మను బతుకమ్మల మధ్యన ఉంచుతారు. దేవాలయంలో ఆట ముగిసిన తర్వాత చెరువుకు బయలుదేరే ముందు మట్టి బొడ్డెమ్మను పసుపులో పుట్టే గౌరమ్మ, పసుపులో పెరిగే గౌరమ్మ అంటూ పాటలు పాడతారు. అక్కడినుండి అందరు బతుకమ్మలను తీసుకుని, మేళ తాళాలతో చెరువుకు బయలు దేరుతారు. చెరువులో వదిలి పెట్టే ముందు గంగకు పసుపు, కుంకుమలతో హారతిచ్చి తిరిగి మరుసటి సంవత్సరం ఇలాగే మనంగా మాఇంటికి రావాలంటూ బతుకమ్మలను సాగనంపుతారు. ఆ తర్వాత బతుకమ్మల మధ్య నుంచిన పసుపు గౌరమ్మను ముత్తైతువులందరు తీసుకుని తమ సౌభాగ్యాన్ని కాపాడాలంటూ గౌరమ్మను వేడుకుంటారు. తెలంగాణలో మహిళలు చిన్న,పెద్ద వయస్సు తారతమ్యం లేకుండా జరుపుకునే బతుకమ్మ సంబురాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి



ఖానాపురం సెప్టెంబర్ 28 ( సాక్ష్యం న్యూస్ ) : ఖానాపురం మండలం రాగం పేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు నూనె. బాలకృష్ణ కొద్ధిరోజులు అనారోగ్యంతో మృతి చెందారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మృతుడు నూనె. బాలకృష్ణ చిత్రపటానికి నివాళీలు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ రెడ్డి ,వేములపల్లి వెంకటప్రసాద్ , ఎండెం రామానంద్ , ఎర్ర యాకుబ్ రెడ్డి ,ఎలగందుల రాజు ,కావటి రమేష్ , కొరే రాములు ,ముస్తాఫ ,సాగర్ తదితరులు పాల్గోన్నారు.

### గురుకులాలా పెండింగ్ బిల్లులను చెల్లిచేందుకు చర్యలు

## తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావుకు వినతి



ఉప్పల్, సెప్టెంబర్ 28 (సాక్ష్యం): గత ఆరునెలలగా పెండింగ్ లో ఉన్న గురుకులాలా పెండింగ్ బిల్లులను వెంటనే విడుధల చేయాలని కోరుతూ ఆదివారం మాజీ మంత్రి హరీష్ రావుకు గురుకుల కాంట్రాక్టర్ జేఏసీ అధ్యక్షులు నల్లారాధా కృష్ణ, రాష్ట్ర కన్వీనగర్ కనుకుంట్ల, విజయ్ కుమార్ బృందం వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిదంగా గురుకులాల గురుకులా డైట్ బిల్లులను కూడా ఇవ్వడంలేదని ఆయనకు వివరించారు. గత ప్రభుత్వ హాయాంలో రెండు లేదా మూడు నెలలకు ఒక సారి బిల్లులు చెల్లించేవారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు ప్రభుత్వం సుమారు రూ. 1000 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. దసరాపండుగ కూడా జరుపుకోలేని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లారి అశోక్ బాబు, ఎ. హరిబాబు, మాదు పోకల శేఖర్ రెడ్డి, హనుమండ్ల విష్ణు, వరువని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్‌ను స్వీకరించిన గొలనకొండ వేణు





నర్సంపేట సెప్టెంబర్ 28 ( సాక్ష్యం న్యూస్ ) : సామాజిక సేవా రంగంలో ఆర్టీసీ నర్సంపేట డిపో కండక్టర్ గొలనకొండ వేణుకు తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్టు గౌరవ డాక్టరేట్ పురస్కారంతో హైదరాబాద్ లో ఆదివారం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు డా. బాబూ మోహన్ చేతుల మీదుగా వేణు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వేణు 17 సంవత్సరాల నుండి కండక్టర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆయన ఉద్యోగంతో పాటు గత కొన్నేళ్ల నుండి చేస్తున్నటువంటి సామాజిక సేవలను గుర్తించి వారు ఈ పురస్కారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందించారు. కరోనా, క్యాన్సర్, గుండెపోటు ఇలా వివిధ కారణాలతో చనిపోయిన, అనారోగ్యానికి గురైన ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు ముందడుగు వేసి ఉద్యోగుల సాయంతో విరాళాలు సేకరించి ఇప్పటి వరకు లక్షల్లో ఆర్థిక సహాయం అందించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సొంత గ్రామంలో తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి జీవితాంతం దుస్తుల పంపిణీకి శ్రీకారం చుట్టడం, గ్రామస్తుల సహాయంతో అనారోగ్యానికి గురైన వారిని ఆదుకోవడం, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తదితర సేవా కార్యక్రమాలు చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక సృష్టించడమే కాకుండా, వ్యవస్థాపక అధ్యక్షుడిగా వినూత్న కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నేత, ఆర్టీసీ జేఏసీ నాయకుడు, టీజేఎంయూ డిపో సెక్రటరీ, ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం నిరహార దీక్షలు తదితర సుదీర్ఘ సమస్యల కొరకై వేణు విశేష కృషి చేశారు. ఆపదలోనున్న ఆర్టీసీ కుటుంబాలకు భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికుల సెల్ఫ్ కేర్ టీం మరియు "గురిజాల విలేజర్స్ సెల్ఫ్ కేర్ టీం" లను ఏర్పాటు చేసి, " క్రౌడ్ ఫండింగ్ " నిధుల ద్వారా అట్టి కుటుంబాలను లక్షల రూపాయలతో ఆదుకునే ఆలోచన ఉన్నట్లు ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల నర్సంపేట డీఎం కె. ప్రసూనలక్ష్మీ వేణును అభినందించింది. తోటి ఉద్యోగులు, గురిజాల గ్రామస్తులు, సన్నిహితులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ రావడం పట్ల సహకరించిన ప్రతి తోటి ఆర్టీసీ మిత్రులు, అధికారులు, గురిజాల గ్రామస్తులకు పేరు పేరున వేణు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థి నాయకులు మార్వాడి గో బ్యాక్ ఉద్యమంలోకి రండి: డాక్టర్ పిడమర్తి రవి





సికింద్రాబాద్, సెప్టెంబర్ 28 (సాక్ష్యం) .... తెలంగాణ రాష్ట్రాన్ని కల్తీమయం నుంచి కాపాడుకోవడానికి మార్వాడి గో బ్యాక్ ఉద్యమంలోకి విద్యార్థి నాయకులు రావాలని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు బిఎస్ఎఫ్ 19వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పిడమర్తి రవి హాజరై ప్రసంగిస్తూ విద్యార్థి నాయకులు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎలా ముందున్నారో అదే స్ఫూర్తితో తెలంగాణను కల్తీమయం నుంచి కాపాడుకోవడానికి మార్వాడి గో బ్యాక్ గో బ్యాక్ ఉద్యమంలో క్రియ శీలకంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. హైదరాబాదు మార్వాడిలకు ఉత్తర భారత దేశ కల్తీ వ్యాపారులకు మనీ హబ్ గా మారిందని దాని అరికట్టాల్సిన బాధ్యత మీ ప్రాంతంలో పుట్టిన ఉద్యమకారులుగా మనపై ఎంతైనా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు స్వీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. బిఎస్ఎఫ్ 19వ వార్షికోత్సవ కార్యక్రమానికి విశిష్టత అతిథిగా విచ్చేసిన నిజం కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మనోహర్ గారు బిఎస్ఎఫ్ జెండావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై అనేక పోరాటాలు చేసిన బిఎస్ఎఫ్ 18 వసంతాలు పూర్తిచేసుకుని 19వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా బిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి సమస్యల పట్ల తెలంగాణ ప్రజల కల్తీ మయం నుంచి రక్షించుకోవడానికి బిఎస్ఎఫ్ ఇప్పుడు ముందు వరుసలో ఉంటుందని ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ, బిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, ఓయూ నాయకులు ఆరెకంటి శ్రీకాంత్, యూనివర్సిటీ సీనియర్ రీసెర్చ్ స్కాలర్ యుగంధర్,రాష్ట్ర నాయకులు పాల్వాయి విజయ్, ప్రసాద్, పండారి, గుడిపల్లి శ్రీకాంత్, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జోగు గణేష్, యువజన నాయకులు గుర్రం కొటేష్, బాలు, కోదాడ రవి, చాగంటి శేఖర్, మల్లేష్, రాజు, ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

ఖానాపురం (సాక్ష్యం న్యూస్): విద్యుత్ వినియోగదారులకు, మండల ప్రజలకు తెలుగింటి ఆడపడుచులకు ఖానాపురం మండల విద్యుత్



అధికారి మంగమ్మ సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగనూ ఆనందోత్సావాల మధ్య జరుపుకోవాలని ,అలాగే ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### తెలుగింటి ఆడపడుచులకు

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



ఖానాపురం ( సాక్ష్యం న్యూస్ ) : విద్యుత్ వినియోగదారులకు , మండల ప్రజలకు తెలుగింటి ఆడపడుచులకు ఖానాపురం వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ శ్రీలక్ష్మి సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా అమె మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ పూజిస్తూ మన సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగనూ ఆనందోత్సావాల మధ్య జరుపుకోవాలని, అలాగే ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా పిలుట్లలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం!

– భక్తులకు అన్నదానం నిర్వహించిన బండారి సంతోష గంగాధర్ !

– ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి.!





సాక్ష్యం న్యూస్ ,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో దేవినవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు దుర్గాదేవిగా అవతారం చేశారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి హాజరయ్యారు. అనంతరం దుర్గ భవాని అమ్మవారిని దర్శనం చేసుకుని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య . బండారి ముత్యాలు. బండారి నగేష్. గాండ్ల కిష్టయ్య. బండారి సాయి కిరణ్. బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు. పిల్లి నరేష్. ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్. బోను లింగం భవాని ఉత్సవ కమిటీ సభ్యులు. కమ్మరి నరేందర్. బొంది శ్రీనివాస్ గౌడ్. భవాని ఉత్సవ కమిటీ చైర్మన్ గురాల ఆంజనేయులు. మాజీ సర్పంచ్ పెదపులి రవి. పిల్లి మణికంఠ. భవాని ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి నటువంటి ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ ను ఘనంగా సన్మానం చేశారు . అనంతరం అమ్మవారి ఆశీస్సులు మీ కుటుంబం పైన మీపైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ దుర్గామాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జయంతి

రామారెడ్డి సెప్టెంబర్ 28 ( సాక్ష్యం న్యూస్ ) భగత్ సింగ్ 118 జయంతి సందర్భంగా రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ తంకరి రవి, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు బండి పోచయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బండి నరసింహులు, అలాగే సుతారి సత్యం,గాజుల రాజశేఖర్, రెయిన్బో యూత్ మెంబర్లు అలాగే గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బునాదిగాని చెరువులో గంగమ్మ తల్లికి పూజలు



**వలిగొండ /సెప్టెంబర్ 28 (సాక్ష్యం):** మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో గల బునాదిగాని చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరువు అలుగు పోయడంతో మండలంలోని కంచనపల్లి, రెడ్లరేపాక, పులిగిల్ల, మొగిలిపాక చెరువులు నిండవుతాయని, రైతుల బాధలను చూడలేక ప్రత్యేక శ్రద్ధతో బునాదిగాని కాల్వ మరమ్మత్తులకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని సహదేవ, మామిడి సత్తిరెడ్డి, రేసు బుచ్చిరెడ్డి, పాశం స్వామి, కాసుల వెంకన్న, మామిడి నరేందర్ రెడ్డి, యాస అంజిరెడ్డి, యాస నిశాకర్ రెడ్డి, మహంకాళి సిద్దయ్య చారి, జడిగే వెంకన్న, లక్ష్మయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్‌ను అమలు చేయాలి

– గోదా శ్రీరాములు



**వలిగొండ/ సెప్టెంబర్ 28 (సాక్ష్యం):** నిరుద్యోగ యువత ఉపాధికై భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ యాక్ట్ ను పార్లమెంట్లో అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు అన్నారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం మారోజు నరసింహాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ తన ప్రాణాలను లెక్కచేయకుండా స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉరికొయ్యాలని ముద్దాడిన యువ కిశోరమని, నేటి యువత భగత్ సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా పాఠ్యపుస్తకాలలో భగత్ సింగ్ జీవిత చరిత్రను పొందుపరచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మెట్టు లక్ష్మీనారాయణ, గుండెగాని నాగరాజు, బాలగోని రాజు, బాలగోని మత్స్యగిరి, దాసరి మణికుమార్, కనకబోయిన శివ సాయి, ఆదిమూలం రమేష్, ఉప్పలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో మహిళలకు చీరెల పంపిణీ

– ప్రముఖ వ్యాపారవేత్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతగాని అప్పారావు గౌడ్







**కోదాడ సెప్టెంబర్ 28బీ (సాక్ష్యం)** కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద మిల్లు సెంటర్లో ఆదివారం ప్రముఖ వ్యాపారవేత్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంతగాని అప్పారావు గౌడ్ 250 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలన్నారు. అందరికీ ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలు కుంకుమ పూజలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నదానాలు పుణ్యకార్యాలు

మహా అన్నదానం ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



**కన్నడ సెప్టెంబర్ 28 (సాక్ష్యం)** అన్నదానాలు పుణ్యకార్యాలని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని తిలక్ నగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్న తిలక్ నగర్ వాసులను అభినందించారు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోత్సాలతో నిర్వహించుకోవాలన్నారు బతుకమ్మ పండుగకు ముందస్తు గా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

## భగత్ సింగ్ మతోన్మాదాన్ని వ్యతిరేకించాడు: సిపిఐ



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం భారత దేశం ముద్దు బిడ్డ, చైతన్యనికి మారు పేరు యువకుల ఆరాధ్యం షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా నేడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సదాశివపేట్ స్థానిక కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ రెహమాన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ సంయుక్తంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న సందర్భంలో కేవలం కాంగ్రెస్ వారే ఉద్యమంలో ఉండటం వల్ల రాదని విద్యార్థులు,యువకులు కూడా ఉద్యమంలో పాల్గొనాలని కమ్యూనిస్టు లు పిలుపునిచ్చాక యువత పెద్ద ఎత్తున పాల్గొనగ అప్పటికే రష్యా సోషలిస్టు రాజ్య ప్రభావంతో అజాద్ స్థాపించిన హిందూస్తాన్ రెవల్యూషనరీ పార్టీ లో సోషలిస్టు పేరును భగత్ సింగ్ చేర్చారాని ఆ విదంగా తన లక్ష్యం సోషలిస్టు రాజ్య స్థాపనే అని ప్రకటించాడని అన్నారు. చివరగా మరణించే సమయంలో కూడా లెనిన్ రాసిన పుస్తకం చివరలో ఉంది దాన్ని పూర్తి చెయ్యడం నా చివరి కోరికగా కోరాడని,ఆ విదంగా భగత్ సింగ్ కమ్యూనిజం ఇచ్చిన స్ఫూర్తితోనే ఒక విప్లవకారుడిగా తయారయ్యాడని అన్నారు. క్షమాబిక్ష కోరితే మరణశిక్ష రద్దాయేదాని కానీ తన లక్ష్యం ముందు ప్రాణం ముఖ్యం కాదని ఉరికొయ్యలను ముద్దాడిన గొప్ప వ్యక్తని అలాంటి భగత్ సింగ్ జయంతి నేడు క్షమాబిక్ష కోరిన సావర్కర్ శిష్యులు కూడా చెయ్యడం సిగ్గేస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో గంగమ్మ,పూలమ్మ,దేవి గౌతమ్ గౌస్ బి పాషా ముస్తఫా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**వరంగల్ సెప్టెంబర్ 28 (సాక్ష్యం):** వరంగల్ మటేవాడ యందు మ నాన్న గారు కీ!! శేఖర్ లు డా!! దండాపంతుల అనంతరామయ్య శర్మ గారి చే నిర్మిచా బడినా బొమ్మల గుడిలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు జరుగును తేదీ 29/09/2025 సోమవారం నాడు శేషవాహనం ,30/09/2025 మంగళవారం నాడు గరుడ వాహనం , 01/10/2025 బుధవారం నాడు హనుమంత్ వాహనం , 02/10/2025గురువారం నాడు అశ్వవేహికుల శ్రీవారి ఆలయం వధ వి జయదశమి రోజు శమీ పూజ జరుగును 03/10/2025 శుక్రవారం నాడు ఉ!! 11.15 ని!! ల!! కు కల్యాణోత్సవం మరియు సాయంత్రం 5.35!! ని!! ల!! కు రథోత్సవ%శీ% ,04/10/2025 శనివారం న ఉదయం 11.15 ని!!ల!! కు అవబృథోత్సవం జరుగును. పైనా తేలుపబడిన తేదీ ల లో నగర పురా వీధి ల లో స్వామి వారు రథం పై వే%శీ% చేయుధురు . తేదీ 29/09/2025 ను%శీ%డి 04/10/2025 వరుకు ఉదయం 8.05 ని !! ల!! కు సుదర్శన హెూమము నిరవహించబడును కావున భక్త జనలందరు శ్రీ స్వామి వారి ఉత్సవములకు వీచ్చేసి నిత్య కార్యక్రమలలో పాల్గొని భగవత్ క్రుపకు పాత్రులు కాగలరు. అని ధర్మ కర్త సర్వాధికారి %ణతీ%. దండాపంతుల హథీరామ్ శర్మ మరియు దండా పంతుల హరిహరప్రసాద్ గారు తెలుపరు.

## కార్నివాల్ హెూటల్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

– ఉత్సవం రెస్టారెంట్ ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా
– యువత స్వశక్తితో ఎదగాలి







**చిట్యాల సెప్టెంబర్ 27 (సాక్ష్యం)** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సమీపంలో జాతీయ రహదారికి అనుకోని నూతనంగా ఏర్పాటు చేసిన కార్నివాల్ హెూటల్ ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి హెూటల్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అనంతరము హెూటల్ ను వీక్షించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు భవిష్యత్తులో హెూటల్ రంగంలో రాణించి మంచి ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. యువత స్వయంగా ఉపాధి కల్పించుకొని స్వ శక్తితో ఎదగాలని అన్నారు. అంతకు ముందు హెూటల్లోని ఉత్సవం రెస్టారెంట్ ను ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో కలిసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించి హెూటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలి ప్రయాణికులకు రుచికరమైన ఆహార పదార్థాలు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాస్, వెలిమినేడు పిఎసీఎస్ చైర్మన్ ఏనుగు రఘు మారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న,సీనియర్ నాయకులు కందిమల్ల శిశు పాల్ రెడ్డి, శ్రీ శ్రీ తిరుమలనాథ దేవస్థానం చైర్మన్ ఓర్సు రాజు, మర్రి జలంధర్ రెడ్డి,నాగంపల్లి కిషోర్,కార్నివాల్,ఉత్సవం యాజమాన్యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

– చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





**చౌటుప్పల్ సెప్టెంబర్ 28 (సాక్ష్యం )** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి కమాన్ దగ్గర భగత్ సింగ్ నగర్ కాలనీ లో గత 4 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా నిరు నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి చేతుల మీద ప్రారంభించారు. అన్న పరబ్రహ్మ స్వరూపం, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. ఆ మ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని మనసారా వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, భావండ్లపల్లి స్వామి, ఆనంద్, సతీష్ లింగస్వామి శివశంకర్, రాజశేఖర్, నరేందర్, అంకిత్, మచ్చేందర్, దశరథ, ప్రవీణ్, ఉత్సాహ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట గాంధీచౌక్ జై భవాని యూత్ అసోసియేషన్ భవాని మాత పూజలు చేసి వీరశైవ లింగాయత్ సమాజ జిల్లా సలహాదారులు



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో జై భవాని యూత్ అసోసియేషన్ వార్చే ఏర్పాటు చేసినటువంటి భవాని మాత విగ్రహానికి పూజలు చేసిన వీరశైవ లింగాయత్ సమాజ జిల్లా సలహాదారులు అనిమిశెట్టి జయప్రకాష్, ఎడ్ల బజార్ అధ్యక్షులు గందిగరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల శివ, సంగమేశ్వర్ రెడ్డి, శంకర్, పాల్గొన్నారు, అనంతరము జై భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల శివ, వారికి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మచ్చ బొల్లారంలో రెడ్డి కుల సంఘం భవన నిర్మాణానికి తన వంతు కృషి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 28 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్‌లోని తోట పెంటా రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన రెడ్డి కుల సంఘం సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మచ్చ బొల్లారంలో రెడ్డి కుల సంఘ భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించారు. రెడ్డి సామాజిక వర్గం ఐక్యంగా ముందుకు సాగాలనే సంకల్పంతో సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటూ, భవిష్యత్ లో మరింత అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెడ్డి భవనం పేద ప్రజలకు ఎల్లవేళల ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. కుల సంఘ ఐక్యతను ప్రతిబింబించే ఈ సమ్మేళనం, భవిష్యత్‌లో సామాజిక శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుల సంఘ సభ్యులు గుమ్మడి ఆనంద్ రెడ్డి, కౌకుంట్ల శ్రీధర్ రెడ్డి, తోట దేశమంత రెడ్డి రెడ్డి, తోట రాజేందర్ రెడ్డి, సాదా ఇంద్రసేనారెడ్డి, సామల సత్తిరెడ్డి, బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, మేట్టు రాజశేఖర్ రెడ్డి, కౌకుంట్ల వెంకట్ రెడ్డి, తోట నరేందర్ రెడ్డి, ముత్యం రెడ్డి , భూపాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం డివిజన్లోని వివిధ మండపాలలో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు తోట లక్ష్మీ కాంత రెడ్డి



**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్28 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ లో దసరా పండుగ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ వై పద్మారావు ఇంటిదగ్గర నెలకొల్పిన దుర్గమ్మ తల్లి నీ, పోచమ్మ తల్లి దేవాలయము, సెవెన్ టెంపుల్స్, కట్ట మైసమ్మ, ఉజ్వయిని మహంకాళి, అంబేద్కర్ నగర్లో అమ్మవారిని, గ్రీన్ ఫీల్డ్ కాలనీలో అమ్మవారిని దర్శనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట లక్ష్మీకాంతరెడ్డి. వివిధ మండపాలలో జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో 135 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అల్వాల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, జి కృష్ణ గౌడ్, టీవీ భాస్కరరావు. బి ఎన్ రమేష్. కేబుల్ శేఖర్ , లక్ష్మణరావు. మల్లెల శివ , జనార్ధన్ , కుమార్. , రాజన్ సత్యం. రాజేందర్. యాదగిరి, మల్లేష్ గౌడ్, బోడ. అశోక్ , ఆర్ ఎన్ సదానందం, బి ఎన్ జనార్ధన్, శ్రీనివాస్ గౌడ్, ఎం కె నరేష్. మధుసూదన్ గౌడ్, సతీష్ గౌడ్, అరగొండ శ్రీనివాస్, లక్ష్మి. ఉదయ్ కుమార్. విష్ణు. తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి కార్యకర్తలకు తోటి నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం

– దుర్గామాతదేవికి ఏడవరోజు ఘనంగా పూజలు



**ఖానాపురం, సెప్టెంబర్ 28 ( సాక్ష్యం న్యూస్ ) :**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అదివారం ఏడవ రోజు మహాచండీ దేవి అవతారంలో దుర్గామాత దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని ఏర్పాటు చేసిన దుర్గామాత దేవి అమ్మవారిని ఏడవరోజు ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి అమ్మవారిని మహాచండీ దేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం ఆలయ అర్చక స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఏడవరోజు మహాచండీ దేవిగా ఆయా అర్చక స్వాములు అలంకరణ చేసి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ మండపాలలో దుర్గమ్మ తల్లిని దర్శనం చేసుకున్న కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్

**అల్వాల్ సర్కిల్ సెప్టెంబర్ 28 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ లోని కానాజిగూడ, సుభాష్ నగర్ లో దసరా నవరాత్రుల సందర్భంగా వివిధ మండపాలలో దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాద ములు స్వీకరించిన వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సురేష్, శ్రీనివాస్, వీరారెడ్డి, నగేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నా, శంకర్, రాజు తదితరులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.



## కొంతన్ పల్లికి సొంత నిధులతో వీధిలైట్లు అందజేత

పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి



సాక్ష్యం న్యూస్ ,శివంపేట.ంశివ్వంపేట మండల కేంద్రంలోని కొంతన్‌పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గ్రామపంచాయతీకి తన సొంత ఖర్చుతో రూ.15,000 విలువైన స్ట్రీట్ లైట్లు అందజేసిన శివంపేట్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి. అదేవిధంగా, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో వడ్ల ఈశ్వరమ్మకు రూ.19,500 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. లిలిఈ కార్యక్రమంలో చింతల లక్ష్మారెడ్డి, గొల్ల మధు యాదవ్, వడ్ల లక్ష్మణ్, అంకర్ల వీరయ్య, కాషన్ కిట్టు, వంకి అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 13 ఏళ్ల తర్వాత .. పాత జ్ఞాపకాలు
- మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పునాదులు..



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (సాక్ష్యం న్యూస్) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, స్నేహబంధాలను బలపరచుకుంటూ, ఆనందోత్సాహాలతో ఆత్మీయంగా నిర్వహించుకునే ఒక కార్యక్రమం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విద్యార్థులకు జీవితంలో కొన్ని బంధాలు కాలంతో మారిపోతాయి, కానీ కొన్ని కాలాన్ని దాటి నిలిచిపోతాయి. విద్యాసంస్థతో, గురువులతో స్నేహితులతో ఏర్పడిన బంధం అలాంటిదే. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం, మనం తిరిగి ఆ పవిత్ర స్థలాన్ని దర్శించుకునే యాత్ర. ఇక్కడ విద్యను మాత్రమే కాదు, జీవన మార్గాన్ని, ధర్మాన్ని, సేవా భావాన్ని నేర్చుకున్నాం. ఈ పునఃసంధానం, ఆత్మకు ఆనందాన్ని, బంధాలకు బలాన్ని, సమాజానికి సేవా సంకల్పాన్ని అందిస్తుంది. మరిపెడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2012,2013,2014 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకున్న విద్యార్థులు ఆదివారం మరిపెడ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో అత్మీయ సమ్మేళనం పాట పాటలతో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరికొకరు పలకరించుకొని యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు చలపతిరావు దేవేందర్ రెడ్డి సంధ్యారాణి శంకర్ శ్రీనివాస్ సంధ్యారాణి తులసీదాస్ కవిరాజ్ శంకర్ లక్ష్మణ్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## అన్నదాన మహాదానం

- హాక మాజీ చైర్మన్ మచ్చ శ్రీనివాస్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హాక మాజీ చైర్మన్ మచ్చ పద్మావతి శ్రీనివాస్ దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ అన్ని దానాల కల్లా అన్నదానం మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,మచ్చ వెంకట నరసయ్య, అల్వాల ఉపేందర్ ప్రజాపతి, కాంగ్రెస్ నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## గుండె జబ్బుల లక్షణాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి
- సమతుల్య జీవనశైలిని పాటించాలి
- మెడికేర్ రీచ్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆనందరాజు



సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 28 సాక్ష్యం న్యూస్ గుండె జబ్బుల లక్షణాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు సమతుల్య జీవనశైలి పాటించాలని మెడికేర్ రిచ్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆనందరాజు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ హృదయ దినోత్సవం ను ప్రతి సంవత్సర%శీ% సెప్టెంబర్ 29వ తేదీన జరుపుకుంటారని అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం అనేది గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడానికి, గుండె సంరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వడానికి ఉపయోగపడుతుందని అన్నారు. మన జీవనశైలిలో చిన్నపాటి మార్పులు చేసుకోవడం, ఆహారంపై శ్రద్ధ పెట్టడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, గుండె జబ్బుల లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి చాలా ముఖ్యమని, ఇందులో భాగంగా సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటివి చేయడంతో పాటు ఒత్తిడి నిర్వహణ చాలా ముఖ్యమన్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానం, యోగా వంటి పద్ధతులు పాటించాలని సూచించారు. ఇవన్నీ ఒకవైపు చేస్తూనే క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

### ఏడవ రోజు లక్ష్మీదేవిగా

## భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రేణుకా దేవి



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28. సాక్ష్యం న్యూస్ Ŝకామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్ లో గల రేణుక మాత ఆలయంలో ఏడవ రోజు శ్రీ రేణుకా దేవి లక్ష్మీదేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో కుంకుమ అర్చన లో పాల్గొన్నారు. కుంకుమ అర్చన అనంతరము రేణుక మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో గౌడ మహిళలు బతుకమ్మ ఆడుతూ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ అధ్యక్షులు గోపి గౌడ్, ఉపాధ్యక్షుడు రెడ్డిపేట వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అబ్బ గోని రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి తులసి రామ్ గౌడ్, కోశాధికారి బొంపల్లి ప్రవీణ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు సాయి చరణ్ గౌడ్, బొంపల్లి మహేష్ గౌడ్, కళాలి ప్రవీణ్ గౌడ్, పెరుమండ్ల అనిల్ గౌడ్, మోతే చింటూ, రెడ్డి పేట రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశంజిల్లాలో కల్తీ పెట్రోల్ అమ్మేస్తున్నారు..!



ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం ధనార్జనే లక్ష్యంగా..కొందరు బంకు యజమానులు పెట్రోల్,డీజిల్‌ను కల్తీ చేస్తూ జేబులు నింపుకుంటుండగా..నిబంధనలకు పాతరా వేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ కల్తీ పెట్రోల్,డీజిల్ వాడకంతో వాహనాలు మొరాయించడం..వాటి లైఫ్ టైం తగ్గిపోవడంతోపాటు రిపేర్ చేయించేందుకు వెళ్తే షోరూంలలో రూ.వేలల్లో వినియోగదారుడి జేబుకు చిల్లు పడుతుంది. దీనిపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి సంఘటనే ప్రకాశంజిల్లా పరిధిలోగల కొక్కొలులుగా వివిధ పెట్రోల్ బంక్‌లో తరుచుగా చోటుచేసుకుంటున్నాయి.

**పెట్రోల్, డీజిల్ బంక్‌ల మాయాజాలం..?**

ఇదిలా ఉంటే పెట్రోల్ బంక్‌లు తమ మాయాజాలాన్ని ప్రదర్శిస్తున్నాయి. కొలతల్లో తేడా ఉండటంతో వినియోగదారుడు నష్టపోవాల్సి వస్తోంది. నాణ్యత విషయంలో,రీడింగ్‌లో తేడా ఉండటం వంటివి జరుగుతున్నాయి. పెట్రోల్,డీజిల్ కల్తీ కూడా సాధారణంగా మారిపోయింది. దీని వల్ల వాహనాలు చెడిపోయి మరమ్మతులకు వేలాది రూపాయలు వెచ్చించా ల్సివస్తోంది. పెట్రోల్ కల్తీ ఉన్నట్లుగా అనుమానం ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అలా అని మీరు మోసానికి గురైనట్లు కాదు.. కాబట్టి ఇందుకు పరిష్కారం కూడా ఉంటుంది. మీ హక్కులు ఏంటో తెలుసుకోండి...

**సాక్ష్యం దినపత్రిక ద్వామి సమాచారం మీ చెంతకే..వీక్షించండి...మెక్కోండి..**

ఎలక్ట్రిక్ వెహికల్స్ విద్యుత్ వేగంతో దూసుకొస్తున్నాయి. మార్కెట్‌ను ఆక్రమించే రెడీ అవుతున్నాయి. అలా అని పెట్రోల్,డీజిల్ వినియోగం తగ్గడం లేదు. ప్రతి నెలా పెరుగుతూనే పోతోంది. మన దేశంలో ముడి చమురు లభ్యత తక్కువ. అందుకే మనం 80 శాతం దిగుమతి చేసుకుంటాం. క్రూడ్ రేటు,దిగుమతి సుంకాలు,రవాణా చార్జీలు, ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్, డీలర్ మార్జిన్ ఇలాంటి ట్యాక్సులు అన్ని కలుపుకోవడం వల్ల పెట్రోల్,డీజిల్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో మనం ఫిల్లిగ్ చేయించుకున్న పెట్రోల్ కల్తీ అని తక్కువగా వచ్చిందనే అనుమానాలు సహజం. తాము ఏదో ఒక పెట్రోల్ పంపులో మోసపోయామని లేదా ఏదైనా ఫ్యూయల్ స్టేషన్‌లో ఇంధనం నాణ్యత లేదని లేదా ఇంధన కొలత ఎక్కడో తక్కువగా ఉందని మీరు చాలా మంది చెప్పడం తరచుగా వింటూ ఉంటారు.. కొన్నిసార్లు మీరు కూడా ఎప్పుడూ అలా భావించి ఉండకపోవచ్చు. ఈ ఫిర్యాదుల్లో చాలా వరకు నిజం కూడా ఉంది. అటువంటి పరిస్థితిలో చాలా మంది ఏమీ చేయరు. ఆ ఇంధన స్టేషన్‌కు వెళ్లడం మానేస్తారు. కానీ అలాంటి పెట్రోల్ పంపులోహొ ఇంధనాన్ని నింపుకోవడం మానేయడం కాదు మనం చేయాల్సింది. ఎక్కడైతే అనుమానం వచ్చిందో అక్కడే దానికి పరిష్కారం వెతుకాలి. కల్తీని ప్రశ్నించేహొహక్కు ప్రతి వినియోగదారుడికి ఉంటుంది. అయితే ఎలా పెట్రోల్ పంపు యాజమాన్యంను ప్రశ్నించాలి. ఇలా జరిగే మోసాల గురించి ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**పెట్రోల్ పంపులో కస్టమర్ హక్కులు ఏంటి..?**

> పెట్రోల్, డీజిల్‌లో జోరుగా కల్తీ..?
> - లీటరుకు 970 ఎంఎల్ పెట్రోలే..?
> - ఇంధనం..కల్తీమయం..!
> - కొలతల్లో తేడాలు..!
> - ట్యాంకుల్లోకి చేరుతున్న నీళ్లు..?
> - పారదర్శకతకు పాతర..!
> - ఆందోళనలో వినియోగదారులు..?
> - పెట్రోల్ రేట్లే కాదు బంకులు షాకిస్తున్నాయి..!
> - ఎలక్ట్రిక్ చిప్‌లతో మాయాజాలం..?

వాహనదారులు ఏదైనా ఇంధన స్టేషన్‌లో మీ వాహనంలో నింపుతున్న పెట్రోల్ లేదా డీజిల్,దాని నాణ్యతలో కొంత లోపం ఉందని మీరు భావిస్తే, ఇంధన నాణ్యతను తనిఖీ చేయడానికి మీకు పూర్తి హక్కు ఉంటుంది. దీని కోసం,మీరు పెట్రోల్ పంప్ ఉద్యోగి లేదా మేనేజర్ నుంచి పరీక్ష కోసం ఫిల్టర్ పేపర్‌ను అడగవచ్చు. పెట్రోల్ పంపులో మీకు అందించబడుతున్న ఇంధనం పరిమాణం సరైనది కాదని మీరు అనుమానం ఉంటే లీటర్ జార్ ద్వారా ఇంధనం..ఖచ్చితమైన మొత్తాన్ని కొలవడానికి మీకు పూర్తి హక్కు ఉంటుంది. మీరు మీ వాహనంలో పెట్రోల్ లేదా డీజిల్ నింపినప్పుడల్లా,ధృవీకరించబడిన ఇంధన రశీదు లేదా నగదు మెమోను అడిగే హక్కు మీకు ఉంటుంది. దీనికి పెట్రోల్ పంప్ మేనేజ్‌మెంట్ నిరాకరించదు. మీరు పెట్రోల్ లేదా డీజిల్ కొనుగోలు చేసినప్పుడు,దాని సాంద్రత గురించి సమాచారాన్ని ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. అది వెండింగ్ మెషీన్‌లో కనిపిస్తుంది. మీరు మెషీన్‌లో ఈ సమాచారం కనిపించకపోతే మీరు దాని గురించి ఫిర్యాదు చేయవచ్చు. ఇది కాకుండా,మీరు పెట్రోల్ పంపులో మీ కారు టైరుకు గాలి,టాయిలెట్,తాగునీరు,ప్రథమ చికిత్స వస్తు సామగ్రి వంటి కొన్ని ఉచిత సౌకర్యాలను కూడా ఉచితంగా పొందవచ్చ్.

## విజయ దశమి మరుసటి రోజు ఇండ్లు లేని నిరుపేదల గృహప్రవేశాలు

- ప్రజా ప్రతినిధులు అధికారులకు ఇదే మా ఆహ్వానం - సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్
- ఇండ్ల పోరాటానికి మద్దతు తెలిపిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ





సెప్టెంబర్ 28 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి గోపల గిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ల వద్ద పది రోజులుగా మహిళలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులకు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్న తీరును భరించలేక విజయదశమి మరుసటి రోజు ఇండ్లు లేని నిరుపేద మహిళల లబ్ధిదారులతో గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద 10 వరోజు నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంఘీభావం ప్రకటించారు. అనంతరం పట్టణ కార్యదర్శి కొమనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు తో కలిసి మాట్లాడుతూ పది రోజులుగా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న మహిళల పట్ల ప్రజా ప్రతినిధులు అధికారులకు ఇంత నిర్లక్ష్య వైఖరి తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ పండుగ బతుకమ్మ అంటేనే తెలంగాణ అలాంటి పండుగను కూడా మహిళలు వదిలేసి డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన తెలుపుతుంటే అధికారుల సైతం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. విజయదశమి వెళ్లిన తెల్లారి ఇల్లు లేని నిరుపేదలతో కలిసి డబుల్ బెడ్ రూమ్ లో గృహప్రవేశాలు నిర్వహిస్తున్నామని ఈ గృహప్రవేశ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు అధికారులు ఇదే మా ఆహ్వాన పత్రికగా భావించి విజయదశమి మరుసటి రోజు మా గృహప్రవేశానికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు డోనుక దర్గయ్య, కొండ రాము, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.కె అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ సభ్యులు శోభ, ధర్మన్న, వరలక్ష్మి, సాయిలు, షమీనా, అమీనా, అరుణ, రేణుక, శ్రీలత, భవాని, మమత, రాములమ్మ, శ్రీను, అఖిల్, సంధ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరులో సద్దుల బతుకమ్మ వేడుకల రాబోయే రావణ దహన కార్యక్రమాల ఏర్పాట్లపై స్థల పరిశీలన

- పాలకుర్తి శాసనసభ్యురాలు..యశస్విని రెడ్డి





సెప్టెంబర్ 28 సాక్ష్యం న్యూస్ తొర్రూరు ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా జరగనున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి స్వయంగా ఆదివారము పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనే ఈ వేడుకలు ఎలాంటి అంతరాయం జరగకుండా విజయవంతంగా జరుగేలా చూడాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, వేదిక ఏర్పాటు, శానిటేషన్ వంటి అంశాలపై వారు ప్రత్యేకంగా వహించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అక్టోబర్ 02వ తేదీన పట్టణంలోని యతీరాజారవ్ పార్కులో నిర్వహించబోయే రావణ దహన కార్యక్రమం స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దసరా పండుగలో భాగంగా జరిగే రావణ దహన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసు విభాగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రత్యేకంగా నియోజక వర్గ ప్రజలందరికి సద్దుల బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ కుటుంబసభ్యులతో కలిసి ఈ రెండు పండుగల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, పోలీసు అధికారులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



టీ వై జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తనుగుల జితేందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్న నారాయణఖేడ్ నియోజకవర్గం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు జర్నలిస్టులు.
ఇట్లు
షేక్ ఫయాజ్ టీ వై జె ఎఫ్ సభ్యుడు

### టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్రావు జన్మదిన సందర్భంగా ఏరియా హాస్పిటల్‌లో పండ్లు పంపిణి

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్





సాక్ష్యం న్యూస్/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 28 జర్నలిస్టుల హక్కుల కోసం ఎల్లపుడు పోరాడుతూ, సమాజంలో బలహీన వర్గాల వారికి న్యాయం చేయడంలో, ఎల్లప్పుడూ ముందుంటూ, ఆదర్శప్రాయుడి గా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా, టీ.వై.జే.ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బంధనకంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుట్టల మధు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఏరియా హాస్పటల్, అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో టీ.వై.జే.ఎఫ్ మెంబర్లు ఆరిఫ్, సతీష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ల మార్పుపై ఆందోళన వద్దు



సిద్ధిపేట, సెప్టెంబర్ 28, సాక్ష్యం న్యూస్ సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాహనదారులు అపోహలకు లోనవకుండా ఉండాలని సిద్ధిపేట జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు. వాహనాల నెంబర్ ప్లేట్ల మార్పుపై వాహనదారులు ఆందోళన చెందవద్దన్నారు. పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (%నూశ్రా%) బిగించేందుకు ఇప్పటివరకు ఎలాంటి గడువు విధించలేదని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా అమర్చుకోవాలని, లేకుంటే జరిమానాలు విధిస్తారనే ప్రచారం నిరాధారం అని తెలిపారు. నెంబర్ ప్లేట్ల మార్పు అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని, ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఆయన వెల్లడించారు.

# ఆసియాకప్ విన్నర్ ఇండియా

## తొమ్మిదోసారి కప్పు కైవసం

టీమిండియా అద్భుతం చేసింది. అత్యంత ఒత్తిడి నెలకొన్న ఆసియాకప్ ఫైనల్లో 5 వికెట్లతో గ్రాండ్ విక్టరీని సాధించింది. టోర్నీలో పలుమార్లు కవ్వించిన పాక్ ఆటగాళ్లు తమదైన శైలిలో బుద్ధి చెప్పింది. అలాగే ఆసియాకప్ టోర్నీని రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కైవసం చేసుకుంది. అలాగే దాయాదిపై ఈ టోర్నీలో హ్యాట్రిక్ విక్టరీని నమోదు చేసింది. ఆదివారం దుబాయ్ వేదికగా జరుగుతున్న ఫైనల్లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ సాహిబ్ జాదా ఫర్హాన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 57, 5 ఫోర్లు, 3 సిక్సర్లు) తో మరోసారి సత్తా చాటాడు. బౌలర్లలో చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ కు 4 వికెట్లు దక్కాయి. అనంతరం చేజింగ్ లో భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసింది. తెలుగు స్టార్ ఠాకూర్ తిలక్ వర్మ (53 బంతుల్లో 69 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) మ్యాచ్ విన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఫహీమ్ అష్రఫ్ కు మూడు వికెట్లు దక్కాయి. చిన్న టార్గెట్ ఛేజింగ్ లో భారత్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. భీకర ఫామ్ లో




ఉన్న ఓపెనర్ అభిషేక్ శర్మ (5) త్వరగా ఔటయ్యాడు. ఫోర్ కొట్టి జోరు చూపించిన శర్మ.. ఫాహిమ్ అష్రఫ్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించి ఔటయ్యాడు. ఆ తర్వాత నిర్లక్ష్యపు షాట్ తో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (1) వికెట్ పారేసుకున్నాడు. ఆ తర్వాత కళ్లు చెదిరే ఫోర్ తో అలరించిన మరో ఓపెనర్ శుభమాన్ గిల్ (12) కూడా భారీ షాట్ కు ప్రయత్నించి ఔటయ్యాడు. దీంతో 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి, కాస్త కష్టాల్లో పడింది. అత్యంత ఒత్తిడి నెలకొన్న ఫైనల్లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించాడు. తొలుత సంజూ శాంసన్ (21 బంతుల్లో 24, 2 ఫోర్లు, 1 సిక్సర్)తో కలిసి భాగస్వామ్యాన్ని నిర్మించేందుకు ప్రయత్నించాడు. వీరిద్దరూ సమయోచితంగా ఆడటంతో స్కోరు బోర్డు కదిలింది. వేగంగా స్ట్రైక్ రొటేట్ చేయడంతోపాటు వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు కొట్టి, రన్ రేట్ పడిపోకుండా చూశారు. నాలుగో వికెట్ కు 57 పరుగులు జోడించాక, శాంసన్ చెత్త షాట్ ఆడి ఔటయ్యాడు. ఆ తర్వాత శివమ్ దూబే (22 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) తో కలిసి తిలక్ మరో కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

వీరిద్దరూ కాస్త వేగంగా ఆడటంతో సాధించాల్సిన రన్ రేట్ అదుపులోకి వచ్చింది. ముఖ్యంగా హారీస్ రవూఫ్ వేసిన ఓవర్లో 2 బౌండరీలు, సిక్సర్ తో 17 పరుగులు పిండుకున్నారు. ఆ తర్వాత కుదురుగా ఆడిన ఈ జంట టార్గెట్ ను కరిగించారు. ఇక ఇన్నింగ్స్ 18వ ఓవర్ ఆఖరి బంతికి దూబే కళ్లు చెదిరే సిక్సర్ కొట్టడంతో ఇండియా డ్రైవర్ సీట్లోకి వచ్చింది. ఆ తర్వాత దూబే వెనుదిరిగిన తిలక్ చివరికంటా నిలిచి, జట్టుకు విజయాన్ని అందించాడు.




## ఎక్కడైనా భారత్ గెలుస్తుంది

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు

దుబాయ్‌లో ఆదివారం రాత్రి ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఓడించిన టీమిండియా ఆసియా కప్ 2025 విజేతగా నిలిచింది. ఆసియా కప్ నెగ్గిన భారత పురుషుల క్రికెట్ జట్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. తనదైన శైలిలో పాక్ కు కౌంటర్ ఇస్తున్నట్లు ఆపరేషన్ సిందూర్ తో పోల్చుతూ భారత క్రికెటర్లను ప్రధాని మోదీ అభినందించారు."క్రీడా మైదానంలో ఆపరేషన్ సిందూర్. ఫలితం ఒకటే - ఎక్కడైనా భారత్ గెలుస్తుంది! మా క్రికెటర్లకు అభినందనలు," అని ప్రధాని మోదీ ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఆసియా కప్ 2025లో భారత్ అద్భుతమైన ప్రదర్శనను కొనసాగించింది. రికార్డు స్థాయిలో తొమ్మిదవసారి ఆసియా కప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని భారత జట్టు బ్యాటింగ్ ,బౌలింగ్ లో రాణించి టోర్నమెంట్ అంతటా అజేయంగా నిలిచారు. ఓటమి ఎరుగకుండా ఆసియా కప్ విజేతగా భారత్ నిలవడంపై క్రికెట్ ప్రేమికులు హ్యాపీగా ఉన్నారు. భారత జట్టును అభినందిస్తున్నారు.ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత జట్టును ఏపీ సీఎం చంద్రబాబు అభినందించారు. అద్భుతమైన టీం వర్క్, డెడికేషన్, ఆత్మవిశ్వాసంతో పాకిస్తాన్ మీద విజయం సాధించి దేశం గర్వించేలా చేశారని చంద్రబాబు ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.ఆసియా కప్ విజేత గా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. పాకిస్తాన్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ చివరి వరకు ఉత్కంఠ రేపిందన్నారు. ఈ అద్భుత విజయం సాధించడం లో కీలక పాత్ర పోషించిన క్రికెటర్ తిలక్ వర్మ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ లో తెలంగాణ రాష్ట్రాని కి గొప్ప పేరు, గౌరవం తెచ్చారని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ ఓపెనర్లు సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 57) మరియు ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 46) 84 పరుగులు చేయడంతో ప్రారంభంలోనే బలంగా కనిపించింది. కానీ ఫర్హాన్ అవుటైన తర్వాత పాకిస్తాన్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా కుప్పకూలింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ (4 వికెట్లు), వరుణ్ చక్రవర్తి (2), అక్షర్ పటేల్ (2) సహా భారత స్పిన్ త్రయం మిడిల్, లోయర్ ఆర్డర్‌పై పట్టు సాధించారు. కుల్దీప్ అద్భుతమైన ఓవర్లో మూడు వికెట్లు తీయడంతో పాకిస్తాన్ కోలుకోలేకపోయింది. పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా (8), హారిస్ రౌఫ్ (6) సహా కీలక బ్యాటర్లు ప్రభావం చూపలేకపోయారు. ముగ్గురు ఆటగాళ్లు డకౌట్ అయ్యారు. జస్ప్రీత్ బుమ్రా (2 వికెట్లు) చివర్లో రాణించడంతో పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.ప్రముఖ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గాయంతో కీలకమైన ఫైనల్ ఆడనప్పటికీ, భారత బౌలింగ్ విభాగం తమ ప్రణాళికలను ఖచ్చితంగా అమలు చేసింది. బలమైన ప్రారంభ భాగస్వామ్యం తర్వాత స్పిన్ దాడితో పాకిస్తాన్ జోరును దెబ్బతీసి, తక్కువ స్కోరుకు పరిమితం చేయడం కలిసొచ్చింది.



## ఆసియా కప్ విజేతకు ప్రైజ్ మనీ ఎంతో తెలుసా?

ఆసియా కప్ 2025 విజేతగా టీమిండియా నిలిచింది. 41 సంవత్సరాలలో మొదటిసారిగా ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో



భారత్, పాకిస్తాన్ జట్లు తలపడ్డాయి. భారత్–పాకిస్తాన్ మధ్య ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమైంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో 5 వికెట్ల తేడాతో భారత్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ విజేతగా నిలిచన భారత జట్టుకు ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ లభిస్తుంది. ఈసారి ఆసియా కప్ ప్రైజ్ మనీ 2022లో జరిగిన టోర్నమెంట్‌తో పోలిస్తే ఒకటిన్నర రెట్లు ఎక్కువ ప్రైజ్ మనీని విజేత జట్టు అందుకుంటుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రతి సీజన్ టోర్నీకి ప్రైజ్ మనీని పెంచుతోంది. ఈసారి కూడా విజేత జట్టుకు గతంలో కంటే ఎక్కువ ప్రైజ్ మనీ వస్తుంది. అలాగే ఆసియా కప్ 2025 ప్రైజ్ మనీ దాదాపు రూ.2.66 కోట్లు కాగా, గత సీజన్ 2022తో పోలిస్తే ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఉంది.2022లో ఆసియా కప్ ఫైనల్ శ్రీలంక, పాకిస్తాన్ మధ్య జరిగింది. అప్పుడు శ్రీలంక ఈ టైటిల్‌ను గెలుచుకోగా, రెండు లక్షల యూఎస్ డాలర్లు (2,00,000 %ఖు% డాలర్లు) ప్రైజ్ మనీగా అందుకుంది. రన్నరప్‌గా నిలిచిన పాకిస్తాన్ ఒక లక్ష యూఎస్ డాలర్లు (1,00,000 %ఖు% డాలర్లు) అందుకుంది.

## ఫ్లెయిన్ క్రాష్ సిగ్నల్ తో రవూఫ్ కి చెక్

భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేసిన గెశ్చర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. పాక్ బ్యాటర్ హారీస్ రవూఫ్ ను బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం ఫైటర్ జెట్ క్రాష్ అయినట్లుగా తను సంబరాలు చేసుకున్నాడు. తాజాగా ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. సోషల్ మీడియాలో బుమ్రా గెశ్చర్ తో మీమ్స్, వీడియోలు చేస్తూ ఇరుదేశాల క్రికెట్ అభిమానులు బిజీగా ఉన్నారు.నిజానికి ఇండియాతో జరిగిన లీగ్ మ్యాచ్ లో హారీస్ రవూఫ్.. భారత వికెట్లను తీసినప్పుడు ఇలా ఫ్లెయిన్ క్రాష్ సంబరాలు చేస్తూ, వార్తల్లో నిలిచాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఇండియాకు చెందిన ఫైటింగ్ జెట్లను పాక్ కూల్చిందనే వాదనకు మద్దతుగా తను ఈ సంబరాలు చేసుకున్నాడు. అలాగే చేతులతో 6 అనే సిగ్నల్ చేస్తూ, భారత అభిమానులను రెచ్చగొట్టేలా ప్రయత్నించాడు. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఐసీసీకి కూడా భారత్ ఫిర్యాదు చేయగా, దీనిపై విచారణ జరిపి, రవూఫ్ పై మ్యాచ్ ఫీజులో కోత విధించారు. ఇకపై మరి ఇలాంటి గెశ్చర్స్ చేయరాదని అతనికి వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక రవూఫ్ చేసిన గెశ్చర్ కు బదులుగా బుమ్రా తాజాగా ఇలాంటి సంబరాలు చేసినట్లుగా తెలుస్తోంది. ఏదేమైనా జెంటిల్మెన్ గేమ్ అయిన క్రికెట్లో రాజకీయాలు, ఇతర అంశాలను




సూచించే విధంగా గెశ్చర్స్ చేయరాదని ఐసీసీ ఇప్పటికే సూచించింది. ఈక్రమంలో బుమ్రా చేసిన ఈ సిగ్నల్ గురించి ఏం జరుగుతుందోనని సర్వాత్రా చర్చ జరుగుతోంది. ఇక ఆసియాకప్ లో డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన భారత్.. తమ టైటిల్ ను నిలబెట్టుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఫైనల్లో ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసిన ఇండియా.. వీలైనంత త్వరగా మ్యాచ్ ను ముగించాలని పట్టుదలగా ఉంది.

## శ్రీలంకతో మ్యాచ్‌ను ఫైనల్‌గానే భావించా

### టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌ను ఢీకొట్టేందుకు సిద్ధమైంది. అయితే అంతకుముందు జరిగిన సూపర్–4 చివరి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. ఉత్కంఠగా సాగిన ఈ పోరు సూపర్ ఓవర్‌కు చేరగా భారత్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్‌కు సన్నాహకంగా భావించిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక నుంచి టీమ్ఇండియాకు గట్టి పోటీ ఎదురైంది. ఇప్పటివరకు ఈ టోర్నీలో పెద్దగా పోటీ లేకపోవడంతో శ్రీలంక దాదాపు గెలిచేలా కనిపించింది. అయితే చివర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన సూపర్ ఓవర్ మ్యాజిక్‌తో భారత్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన సహచరులపై ప్రశంసలు కురిపించడమే కాకుండా, ఫైనల్ సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ను తాను ఫైనల్‌గానే భావించానని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. “రెండో ఇన్నింగ్స్ సగం ముగిసిన తర్వాత మా ఆటగాళ్లు పుంజుకున్న తీరు అద్భుతం. దీన్ని సెమీఫైనల్‌గా ఆడాలని వారికి చెప్పా. అదే జోష్‌తో మ్యాచ్‌ను ముగించాం. బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించాక మిడిల్ ఓవర్లలో తిలక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు” అని సూర్య ప్రశంసించాడు. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్‌పై ప్రత్యేకంగా మాట్లాడాడు. “అర్ష్‌దీప్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. గత మూడేళ్లుగా అతడు టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. అతడికంటే మరెవరు సూపర్ ఓవర్‌ను ఇంత అద్భుతంగా వేయగలరు?” అని ప్రశంసల వర్షం కురిపించాడు. శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా కొందరు ఆటగాళ్లు కండరాలు పట్టేయడంతో ఇబ్బందిపడినట్లు సూర్య వెల్లడించాడు. “వారు తప్పకుండా ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధంగా ఉంటారని భావిస్తున్నా. శ్రీలంకతో ఎంత దూకుడుగా ఆడామో ఫైనల్‌లోనూ అదే దూకుడు ప్రదర్శిస్తాం. మా కుర్రాళ్ల నుంచి నేను కోరుకొనేది ఒక్కటే! వారి ప్రణాళికలను అనుకున్నట్లుగా అమలుచేయండి. స్పష్టతతో ఉండండి, నిర్భయంగా ఆడేయండి. ఫైనల్‌లో ఆడబోతున్నందుకు సంతోషంగా ఉంది” అని సూర్య విశ్వాసం వ్యక్తం చేశాడు.శ్రీలంక యువ ఆటగాడు దునిత్ వెల్లలాగేకు ఇటీవల పితృవియోగం కలిగింది. ఆసియా కప్‌లో ఆడుతున్నప్పుడే అతడి తండ్రి గుండెపోటుతో కన్నుమూశారు. అంత్యక్రియలకు వెళ్లి వచ్చిన దునిత్ వెంటనే జట్టుతో చేరాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా వెల్లలాగే వద్దకు వెళ్లి మాట్లాడి ఓదార్చాడు. సూర్య ఆడిన ఈ మాటలు, ఓదార్చే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

దిలా ఉండగా ఆసియా కప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో భారత్ సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 202/5 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లడంతో ఫలితం తేలింది. సూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ 5 బంతుల్లో కేవలం 2 పరుగులే చేసి 2 వికెట్లు తీశాడు. ఆ తర్వాత భారత్ తరఫున బ్యాటింగ్ వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్ తొలి బంతికే 3 పరుగులు చేయడంతో భారత్ విజయం సాధించింది.

## పాకిస్థాన్ ఫైనల్ లో ఓడితే 1.30 కోట్ల నష్టం

ఆసియా కప్ 2025లో ఇప్పటికే ఆరుసార్లు విజయం సాధించిన టీం ఇండియా.. ఇప్పుడు పాకిస్థాన్‌పై మరో విజయం సాధించాలని ఆసక్తిగా ఉంది. రెండు జట్ల మధ్య ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించింది. ఇప్పుడు భారత జట్టు పాకిస్థాన్‌పై హ్యాట్రిక్ విజయాలు సాధించడానికి సిద్ధమవుతోంది. పాకిస్థాన్ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోతే దాదాపు రూ.1.30 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సి రావొచ్చు. ఈ సమయంలో, టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మకు రూ.75 లక్షలు సంపాదించే గొప్ప అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ గెలిచిన జట్టుకు భారీ మొత్తంలో నగదు అందుతుంది. 2023 ఆసియా కప్‌తో పోలిస్తే ప్రైజ్ మనీ 50 శాతం పెరిగిందని నివేదికలు సూచిస్తున్నాయి. గెలిచిన జట్టుకు దాదాపు రూ. 2.6 కోట్లు (260 మిలియన్స్), ఓడిపోయిన జట్టుకు రూ. 1.3 కోట్లు (130 మిలియన్స్) అందుతాయని నివేదికలు సూచిస్తున్నాయి.ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు గెలుచుకున్న ఆటగాడికి రూ. 50 లక్షలు అందుతాయి. ఇంకా, ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు రూ. 20 లక్షలు అందుతాయి. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మన్‌కు ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు అందుతాయి. అయితే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మొత్తాన్ని ధృవీకరించలేదు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రేసులో టీం




ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ముందున్నాడు.2025 ఆసియా కప్‌లో అత్యధిక పరుగులు చేసిన అభిషేక్ శర్మ, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు బలమైన పోటీదారుగా పరిగణిస్తున్నాడు. శర్మ ఇప్పటివరకు టోర్నమెంట్‌లో ఆరు మ్యాచ్‌లు ఆడి, 51.50 సగటుతో 309 పరుగులు చేశాడు. వాటిలో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక ఆరు మ్యాచ్‌ల్లో 43.50 సగటుతో 261 పరుగులు చేసి రెండవ స్థానంలో ఉన్నాడు. ఇందులో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి.అభిషేక్ శర్మకు ఉత్తమ బ్యాట్స్‌మన్ అవార్డు ఖాయమైంది. అతను ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కూడా ఎంపికయ్యే అవకాశం ఉంది. ఫైనల్ మ్యాచ్‌లో దాదాపు రూ. 75 లక్షలు (సుమారు %వి%7.5 మిలియన్లు) సంపాదిస్తాడు. అయితే, కుల్దీప్ యాదవ్ అభిషేక్‌కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు కోసం గట్టి పోటీ ఇస్తున్నాడు. ఇప్పటివరకు టోర్నమెంట్‌లో అతను అత్యధిక వికెట్లు తీసుకున్నాడు.ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసిన టీం ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఉత్తమ బౌలర్ అవార్డును గెలుచుకునే అవకాశం ఉంది. యుఎఇకి చెందిన జునైద్ సిద్ధిఖీ తొమ్మిది వికెట్లతో రెండవ స్థానంలో ఉన్నాడు. పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది ఆరు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసి జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో అతను రెండవ స్థానంలో నిలిచే అవకాశం ఉంది.

# కాంతార: చాప్టర్ 1 ఇండియన్ సినిమాలో బిగ్ బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుంది: ప్రీరిలీజ్ ఈవెంట్ లో మ్యాన్ అఫ్ మాసెస్ ఎన్టీఆర్

## కాంతార: చాప్టర్ 1 సినిమాని తప్పకుండా అక్టోబర్ 2న అందరూ థియేటర్స్ లో చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను: హీరో దర్శకుడు రిషబ్ శెట్టి

కాంతారతో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ అందుకున్న రిషబ్ శెట్టి మోస్ట్ ఎవైటెడ్ ప్రీక్వెల్ కాంతార: చాప్టర్ 1తో రాబోతున్నారు. ఈ చిత్రాన్ని ఆయన స్వయంగా దర్శకత్వం వహించి, నటించారు. ఇటీవల విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ అన్ని భాషలలో హ్యూజ్ బజ్ క్రియేట్ అంచనాలను భారీగా పెంచింది. ప్రఖ్యాత పాన్-ఇండియా నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 2న దసరాకు విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాట్లాడుతూ... ఇక్కడికి విచ్చేసిన పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కాంతార చిత్ర బృందానికి, ముఖ్యంగా ఇక్కడికి విచ్చేసిన నా అభిమాన సోదరులందరికీ నమస్కారాలు. మా అమ్మమ్మ నాకు చిన్నప్పుడు నుంచే కొన్ని కథలు చెప్పడం మొదలు పెట్టింది. అప్పుడు నిజంగా జరుగుతుందా ఈ కథ నిజమేనా కాదా ? ఇలా ఎన్నో డౌట్లు. కానీ అవి బాగా నచ్చేవి. ఆవిడ చెప్పినప్పుడల్లా చాలా ఇంట్రెస్ట్ వచ్చేది. ఆ పింజుర్లి, గుడి ఘాట్ చిన్నప్పుడు నుంచి నాటుకు పోయింది. కానీ ఏనాడు అనుకోలేదు. చిన్నప్పుడు నేను విన్న ఆ కథల గురించి ఒక దర్శకుడు సినిమా తీస్తాడని. అతను మరెవరో కాదు నా బ్రదర్ రిషబ్ శెట్టి. నేను చిన్నప్పుడు విన్న కథ తెరపై చూసినప్పుడు నాకు మాటలు రాలేదు. కథ తెలిసిన నేనే అంత ఆశ్చర్య పోతే ఆ కథ తెలియని వాళ్ళు చూసి ఏమయ్యారో అదే కాంతార రిజల్ట్. చాలా అరుదైన దర్శకుడు రిషబ్. 24 క్రాఫ్ట్ లో అన్ని క్రాఫ్ట్స్ ని ఆయన డామినేట్ చేయగలరు. రిషబ్ గారే లేకపోతే నిజంగా ఈ సినిమాని ఈ లెవెల్ లో తీయగలిగేవారా అనిపిస్తుంది. ఉడిపి కృష్ణుడు గుడికి తీసుకెళ్లాలని మా అమ్మ కోరిక. రిషబ్ లేకపోతే ఆ దర్శనం అలా అయ్యేది కాదు. ఆ భాగ్యం కలిగేది కాదు. పనులన్నీ మానుకొని కుటుంబ సభ్యులు లాగా మాతో వచ్చారు. సొంత కుటుంబ సభ్యులు లాగా చూసుకున్నారు. అక్కడికి వెళ్ళినప్పుడు కాంతార చాప్టర్ వన్ కోసం ఆయన ఎంత కష్టపడుతున్నారో చూసే అవకాశం దొరికింది. ఈ సినిమా తీయడం అంత ఈజీ కాదు. ఒక గుడికి తీసుకెళ్లారు. నిజానికి ఆ గుడికి వెళ్ళడానికి మార్గమే లేదు. అలాంటి మార్గాన్ని క్రియేట్ చేసుకున్నారు. కాంతార రిషబ్ శెట్టి గారి డ్రీమ్. ఈ డ్రీమ్ ని ఫుల్ ఫిల్ చేయడానికి హోంబలే ఫిల్మ్స్ సపోర్ట్ చేశారు. ఇండియన్ ఫిలిమ్స్ లో ఒక గొప్ప బ్లాక్ బాస్టర్ చిత్రంగా ఈ చిత్రం ప్రస్ఫుటంగా కనబడాలని మనస్ఫూర్తిగా దేవున్ని కోరుకుంటున్నాను. ఇక్కడికి



వచ్చిన రిషబ్ గారిని కాంతారా టీం ని ఆశీర్వదించినందుకు మీ అందరికీ మనస్ఫూర్తిగా నా ధన్యవాదాలు. ఈ స్టేజ్ మీద మై డియర్ ఫ్రెండ్ ప్రశాంత్ కూడా ఉంటే బాగుండేది. ఈ సినిమా బిగ్ బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుంది. అక్టోబర్ 2న తప్పకుండా థియేటర్ కి వెళ్లి చూడండి. దయచేసి థియేటర్స్ లో ఎంజాయ్ చేయండి. మా రిషబ్ గారికి ఆయన పడిన కష్టానికి మీరందరూ ఆశీర్వాదం అందించండి. అందరికీ థాంక్యు.

హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మీ అందరి ప్రేమకు సపోర్టుకి ధన్యవాదాలు. ఈ వేడుక వచ్చిన అందరికీ థాంక్యూ సో మచ్. ఎన్టీఆర్ గారు నాకు ఫ్రెండు, బ్రదర్. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు నాకు ఒక బ్రదర్ తో ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఈ వేడుక హైదరాబాదులో జరుపుకోవడం, ఈ వేడుకకు ఎన్టీఆర్ గారు రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగు ఆడియన్స్ కి హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి వచ్చిన ఎన్టీఆర్ గారికి థాంక్యూ సో మచ్. ఈ సినిమాకి మీరందరూ సపోర్ట్ చేసి మంచి విజయాన్ని అందించాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అక్టోబర్ 2న ఈ సినిమాని అందరూ థియేటర్స్ లో చూసి ఆశీర్వదించాలని కోరుకుంటు న్నాను.

మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. కాంతార ఎక్స్ట్రార్డినరీ. రిషబ్ గారి లుక్ మైండ్ బ్లోయింగ్. ట్రైలర్ చూసిన తర్వాత ఇప్పుడే సినిమా చూడాలనే ఫీలింగ్ కలిగింది. ఈ సినిమా చూసిన ఒకరిద్దరూ ఎక్స్ట్రార్డినరీ సినిమా అని చెప్పారు. వాళ్ళు చెప్పింది మనస్ఫూర్తిగా నిజమవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్ లో చాలా పెద్ద నెంబర్స్ కలెక్ట్ చేస్తుందని బలంగా నమ్ముతున్నాను. రుక్మిణి ఎన్టీఆర్ గారితో మేము చేస్తున్న సినిమాల్లో కూడా హీరోయిన్. హోంబలే ఫిలింసు ఎక్స్ట్రాడినరీ సినిమాలు తీస్తున్నారు. ఎన్టీఆర్ గారు రిషబ్ గారు బ్రదర్స్ లాగా ఉంటారు. ఎన్టీఆర్ గారితో చేస్తున్న సినిమా వేరే లెవల్. ఈ అవకాశం ఇచ్చిన అందరికీ థాంక్యు సో మచ్.

మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. హోంబలే ఫిల్మ్స్ ఫస్ట్ సాలర్ ఇచ్చారు ఇప్పుడు కాంతార 1 ఇస్తున్నారు. తప్పకుండా వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. కాంతారా సినిమా అందులో పాటలు చాలా ఎనర్జీ ఇచ్చేవి. ఈ సినిమాని ఆశీర్వదించడానికి ఎన్టీఆర్ గారు రావడం చాలా సంతోషంగా ఉంది. ఎన్టీఆర్ గారు మాకు ఇచ్చిన అవకాశాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటాం. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.

హీరోయిన్ రుక్మిణి వసంత్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఎన్టీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఆయన సొంత సినిమా లాగా సపోర్ట్ చేశారు. తెలుగు ఆడియన్స్ అందరికీ థాంక్యూ. నా ప్రతి సినిమాని మీరు సపోర్ట్ చేశారు. అక్టోబర్ రెండున ఈ సినిమా రిలీజ్ అవుతుంది. అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేస్తారని కోరుకుంటు న్నాను. ఇందులో అద్భుతమైన పాత్ర ఇచ్చినందుకు హోంబల ఫిలిమ్స్ కు, రిషబ్ గారికి థాంక్ యూ.

కాస్ట్యూమ్ డిజైనర్ ప్రగతి శెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఎన్టీఆర్ గారికి ధన్యవాదాలు. ఆయన మీద ఉన్న ప్రేమని మేము మాటల్లో చెప్పలేము. ఆయన ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాము. తెలుగు ఆడియన్స్ మా ఫ్యామిలీ. ఈ సినిమాకి మీ అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. రిషబ్ అన్ని రోల్స్ లో అద్భుతంగా పెర్ఫామ్ చేసే పర్సన్. హి ఇస్ ఫర్ఫెక్ట్ మ్యాన్. ఆయన్ని దర్శకుడుగా ఎక్కువ ఇష్టపడతాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది.

హోంబలే ఫిల్మ్స్ కో ఫౌండర్ చలువే గౌడ మాట్లాడుతూ.. నమస్కారం హైదరాబాద్. ఈ వేడుకకొచ్చిన ఎన్టీఆర్ గారి అభిమానులందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ గారు మాకు ఎంతగానో ప్రేమ అభిమానాల్ని అందించారు. మా సినిమాలన్నిటికీ తెలుగు రాష్ట్రాల్లో గొప్ప ఆదరణ లభించింది. ఈ సినిమా కూడా అలాగే ప్రాక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నాను. ఇది మన రూట్స్ కి కల్చర్ కి ట్రిబ్యూట్. తారక్ గారు తన సొంత సినిమా లాగా ఈ సినిమాకి సపోర్ట్ చేశారు. ఆయన ఈ వేడుకకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

లిరిక్ రైటర్ రాంబాబు గోసాల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. కాంతారావు సినిమాకి అన్ని పాటలు రాశాను. చాలా పెద్ద హిట్ అయ్యాయి. ఆ తర్వాత 100 సినిమాలకి పాటలు రాశాను. అంత పేరు తీసుకొచ్చింది. ఈ సినిమాలో రెండు పాటలు రాశాను. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రానికి ప్రేక్షకులు అందరూ పెద్ద విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాను.



## ఈ నెల 29న రెబల్ స్టార్ ప్రభాస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, స్టార్ డైరెక్టర్ మారుతి "రాజా సాబ్" సినిమా ట్రైలర్ రిలీజ్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్ర ట్రైలర్ ను ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్ తో రెబల్ ఫ్యాన్స్ తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ లో ప్రభాస్, సంజయ్ దత్ కాంబో స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది. "రాజా సాబ్" ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. "రాజా సాబ్" సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి. నటీనటులు – ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్, సంజయ్ దత్, తదితరులు

## సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా 'జటాధర' నుంచి ధన పిశాచి సాంగ్ అక్టోబర్ 1న రిలీజ్

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హై-ఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటివల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్ గా వైరల్ అయ్యింది. ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధార' కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది విజయదశమి కానుకగా ఈ సినిమా నుంచి అక్టోబర్ 1న ధన పిశాచి సాంగ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. జటాధరలో సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, దివ్య ఖోస్లా, శిల్పా శిరోధ్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ,



రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ నటులు కనిపించను న్నారు. మంచికి–చెడుకి, వెలుగుకి–చీకటికి, మానవ సంకల్పానికి– విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరాటాన్ని ఈ చిత్రం చూపించబోతోంది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. డివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్ ఫుల్ సౌండ్‌స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.



## మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ ఇండస్ట్రీలో 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'పెద్ది' నుంచి బ్రాండ్ న్యూ మాస్ పోస్టర్ రిలీజ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినీప్రస్థానంలో 18 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో తన కెరీర్‌లో ప్రతిష్టాత్మక పాత్రల్లో ఒకటిగా నిలిచే "పెద్ది"తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహించిన ఈ చిత్రం రగ్గడ్ రూరల్ బ్యాక్ డ్రాప్ లో అద్భుతమైన కథతో వుండబోతోంది. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. IVY ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రానికి కో-ప్రెజెంటర్‌గా, కో-ప్రొడ్యూసర్‌గా చేరింది. చిరుత సినిమాతో తన బ్లాక్‌బస్టర్ అరంగేట్రం చేసిన చరణ్ పరిశ్రమలో 18 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ది సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చరణ్ ని అద్భుతమైన మాస్, ఇంటెన్స్ లుక్‌లో ప్రజెంట్ చేస్తోంది. రైల్వే ట్రాక్‌పై ఒంటరిగా నిలబడి, భుజంపై బ్యాక్‌ప్యాక్ వేసుకుని, వేళ్ల మధ్య బీడీతో చరణ్ మాస్ వైబ్ అదిరిపోయింది. ఈ పోస్టర్ ఓ లేయర్ మాత్రమే. సినిమాలో చరణ్ డిఫరెంట్ లుక్స్‌లో కనిపించబోతున్నారు. ప్రతి లుక్ వెనుక ఎమోషన్ పీక్ లో ఉండబోతోంది. పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఇంటెన్స్ ప్రిపరేషన్, ఇమర్షివ్ ట్రైనింగ్ ఆయన డెడికేషన్‌కి నిదర్శనం. ఆస్కార్ అవార్డు విజేత AR రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ త్వరలో విడుదల అవుతుంది. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది, రామ్ చరణ్, ఇతర ప్రధాన తారాగణం షూటింగ్ లో పాల్గొంటున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపిస్తారు. ఈ చిత్రంలో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది.


## గాడ్ ఆఫ్ ఫియర్...దేవర-2 పై అధికారిక ప్రకటన

యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడిచింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉ ంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.




## ట్రిపుల్ ఎక్స్..సీక్వెల్‌లో దీపికా పడుకొణె

తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్
తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు- తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు- సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన కుమార్తె కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నారని దీపిక సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి మరోసారి హాలీవుడ్‌లోకి అడుగుపెట్టనున్న ఆమె సందడి ఎలా ఉంటుందో చూడాలంటే కొన్ని రోజులు ఎదురుచూడాల్సిందే.



## తుదిదశకు ది రాజాసాబ్ మూవీ చిత్రీకరణ

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది రాజా సాబ్ మారుతి దర్శకత్వంలో రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని డిసెంబర్5 ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేయబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా ట్రైలర్‌ను దసరా కానుకగా.. అక్టోబర్ 1 న విడుదల చేయబోతున్నట్లు- సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటించారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీ-వీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు- బొమ్మన్ ఇరానీ తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీ-జీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756